సూర్య దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం | 13 | జనవరి | 2025 | పేజీలు : 21



## వీరభద్ర స్వామికి లక్ష బిల్వార్చన

బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు

2 లో






- సంక్రాంతి సందడి షురూ
- పల్లెలకు నూతన శోభ
- సొంతూరు బాట పట్టిన జనం
- ఇంటింటా ఘుమఘుమలే
- ఇంటి ముంగిళ్లలో రంగువల్లులు
- నేడు భోగి పండుగకు సర్వం సిద్ధం

8 లో



# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదకు లబ్ధి చేకూరేవిధంగా ఎంపిక జరగాలి**


**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**మంత్రులు కొండా సురేఖ, దనసరి అనసూయ సితక్క లతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై కలెక్టర్ల కార్యాచరణ, సమన్వయ సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి**

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 12 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రతి పేదకు లబ్ధి చేకూరేవిధంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్,మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సితక్క, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజ్, తెల్లం వెంకట్రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ వినయ్ కృష్ణారెడ్డిలతో కలసి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల,రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల అమలుపై జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యాచరణ సమన్వయ సమావేశంలో రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కులంకషంగా సమీక్షించి సమర్థ నిర్వహణకు జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, షేక్ రిజ్వాన్ బాషా, దివాకర్, కుడా చైర్మన్ ఇనగా ల మిగతా 2లో..

## ఐనవోలు మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే, టీజీ క్యాబ్ చైర్మన్

8 లో





## కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో

# గ్రామ దేవతలకు పూజలు



గణపురం, జనవరి 12 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామదేవతలకు పంచామృతాలు, కాళేశ్వరం త్రివేణి సంగమ జలంతో అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలను కోటగుళ్ళు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు.

# మేము సైతం

### రక్త దానం చేసిన శానిటేషన్ సిబ్బంది సుధాకర్, అశోక్ లను అభినందించిన ప్రగతి స్వచ్ఛంద సంస్థ సభ్యులు



కమలాపూర్ జనవరి 12 మేజర్ న్యూస్ సూర్య : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మేము సైతం అంటూ ప్రగతి స్వచ్ఛంద సంస్థ వారు నిర్వహించిన రక్త దాన శిబిరంలో ఆసుపత్రిలో పనిచేసే శానిటేషన్ సిబ్బంది సుధాకర్, అశోక్ లు పాల్గొని రక్త దాతలు గా మారారు. మొదటి సారి రక్తం ఇచ్చిన శానిటేషన్ సిబ్బంది సుధాకర్,అశోక్ లను ప్రగతి స్వచ్ఛంద సంస్థ సభ్యులు అభినందించారు. ప్రతి ఒక్కరు రక్త దానం చేయాలని సుధాకర్,అశోక్ లను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

# వీరభద్ర స్వామికి లక్ష బిల్వార్చన


భీమదేవరపల్లి, జనవరి 12 (మేజర్ న్యూస్ సూర్య): ప్రముఖ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం వీరభద్ర స్వామికి ఆలయ అర్చకులు లక్ష బిల్వార్చన నిర్వహించారు. లోకకళ్యాణార్థం స్వామివారికి నిర్వహించే లక్ష బిల్వార్చన లో భాగంగా ముందుగా ఆలయ అర్చకులు స్వామివారికి గణపతి పూజ, పుణ్యాహవచనం, నిత్యోపాసన, నిత్య హోమాలు, హారతి, మంత్రపుష్పం గావించి లక్ష ప్రతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం మహాన్యాసం, మహా లింగార్చన, జ్యోతిర్లింగార్చన, బిల్వార్చన గావించి తీర్థ ప్రసాద వితరణ చేసినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. లక్ష బిల్వార్చన లో స్వామివారికి సమర్పించే ఒక్కొక్క త్రిదళం తో త్రిజన్మ పాప సంహారం జరుగుతుందని, తద్వారా కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇందులో ఆలయ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఈవో కిషన్ రావు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, శ్రీకాంత్, వినయ్ శర్మ ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు

మొదటి పేజీ తరువాయి..

వెంకటరామిరెడ్డి, ఐటిడిఎ పి ఓ మిశ్రా, ఆరు జిల్లాల ఆదనవు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాలకు సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై గ్రామ, వార్డు సభలను ఏ విధంగా నిర్వహిస్తున్నారు, అధికారుల బృందాలను ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నారు, కార్యాచరణ కు సంబంధించిన వివరాలను ఆయా జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు వివరించారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26వ తేదీన ఈ నాలుగు పథకాలను ప్రారంభించనుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదోడి కల నెరవేర్చేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల అమలు చేయడంలో జిల్లా కలెక్టర్లు అదనపు కలెక్టర్లు ఇతర అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోనే రేషన్ కార్డుల జారీకి మార్గదర్శకాలను ఇచ్చిందని, నియమ నిబంధనల ప్రకారమే కొత్త రేషన్ కార్డులు జారీ ఉంటుందన్నారు. కుటుంబాన్ని ఒక యూనిట్ గా పరిగణనలోకి తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వమే అర్హులకు కొత్తగా రేషన్ కార్డులు అందజేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలనేదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు ఇందిరమ్మ కమిటీల సమక్షంలో గ్రామ సభలను నిర్వహించాలన్నారు.ఈ నాలుగు పథకాల అమలుపై గ్రామస్థాయిలో మున్సిపల్ స్థాయిలో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి లిస్టులను వార్డు వద్ద ఉండే విధంగా చూడాలని, గ్రామసభ నిర్వహించే ముందు ఆయా ప్రాంతంలో టామ్ టామ్ వేయించాలని తెలిపారు. రాబోయే ఉగాది నుండి పౌర సరఫరాల దుకాణాలలో సన్నబియ్యం ఇవ్వటానికి ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు గ్రామస్థాయి, మున్సిపల్ స్థాయిలో పర్యటించే బృందంలో వ్యవసాయ రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల ప్రతినిధులు తప్పని సరిగా ఉండాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లో భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడుతలుగా 12 వేలు అందజేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు అవకాశం ఇవ్వాలని అన్నారు. గ్రామ వార్డు సభల నిర్వహణ చేసేటపుడు సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర పర్యావరణ,అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. విద్య, వైద్యం, సంక్షేమం, తదితర అంశాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, అందులో భాగంగా ఈనెల 26వ తేదీ నుండి ప్రభుత్వం నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఆయా జిల్లాల్లో కలెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు , ఇందిరమ్మా కమిటీల సమన్వయంతో అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు అవసరమవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డులను అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను అత్యంత పారదర్శకంగా అందజేయాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందజేయాలన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో పెద్ద ఎత్తున తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి స్వయంగా కలెక్టర్లకు మార్గం నిర్దేశం చేశారన్నారు. అత్యంత జాగ్రత్తగా లబ్ధిదారుల ఎంపిక చేసి అత్యంత నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. సాగులో ఉన్న భూములకు రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. గ్రామ సభల వివరాలు ముందస్తుగానే గ్రామాల్లో ప్రదర్శించాలని అన్నారు. గ్రామ సభలను గురించి ఆయా గ్రామాల ప్రజలకు తెలిసే విధంగా అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రజా సంక్షేమమే బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉన్న వారధులు అధికారులేనని తెలిపారు. అర్హులకు తప్పనిసరిగా ప్రభుత్వ పథకాలు అందాలన్నారు. దేశంలో రాజ్యాంగంలోకి వచ్చిన జనవరి 26న పేదోళ్ల అసలైన పండుగ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను





క్షేత్రస్థాయిలో అధికారులు తీసుకెళ్లాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకు వస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై హనుమకొండ జిల్లాకు సంబంధించి ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. రైతు భరోసా కి సంబంధించి రెవెన్యూ గ్రామసభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తామన్నారు. గ్రామ, వార్డు సభలలో క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అర్హులకు కొత్త రేషన్ కార్డులను అందజేస్తామన్నారు. జిల్లా అధికారులను మండల స్థాయి ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు తెలిపారు. గ్రామ వార్డు సభలను ప్రకడ్బందీగా నిర్వహించేందుకు కలెక్టర్లు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలోని 13 మండలాల్లోని 186 రెవిన్యూ గ్రామాలకు 158 బృందాలను నియమిస్తూ నాలుగు పథకాలకు సంబంధించి షెడ్యూల్ తయారు చేయడం జరిగిందని, 16 నుంచి 20 వరకు ఆయా శాఖల బృందాలు క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులలో అర్హులను గుర్తించి 21 నుంచి 24 వరకు ఆయా గ్రామ సభల్లో మున్సిపల్ వార్డులలో లిస్టులను ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా లో రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయ యోగ్యం భూములను గుర్తించడం, కొత్త రేషన్ కార్డులు ఎంపికలు బృందాలుగా వెళ్లి నిజమైన అర్హులను ఎంపిక చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ అమల్లోకి తీసుకొస్తున్న నాలుగు పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల మార్గదర్శకాలు, భూ సమస్యలకు సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, వరంగల్



పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ వెంకట్రాం రెడ్డి మాట్లాడారు. సీనియర్ ఐఏఎస్ అధికారి, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిశీలకులు వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసి ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వ నిర్దేశించిన పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తామన్నారు.అనంతరం కాన్ఫరెన్స్ హాల్ లో మీడియాతో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా రెండు విడతలుగా 12 వేల రూపాయలను వ్యవసాయ రైతు కూలీలకు అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు అందించడం అనేది నిరంతరం ప్రక్రియ అని పేర్కొన్నారు. ఎక్కడ చిన్న తప్పిదం జరగకుండా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి లబ్ధిదారున్ని ఎంపిక చేసేందుకు కలెక్టర్లు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఏ కార్యక్రమం జరుగుతుందో కలెక్టర్లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొక్కుబడిగా చేయకుండా చిత్తశుద్ధితో అధికారులు ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేందుకు కలెక్టర్లు, అధికారులు కృషి చేయాలన్నారు.







# గుట్టుగా గుడుంబా

**నిద్రావస్థలో ఎక్సైజ్ శాఖ**

**పదుల సంఖ్యలో కల్లు(నాటు సారా) దుకాణాలు**

**ఏం జరుగుతున్న అంతా మాములు ఏ**

**చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

మంగపేట, జనవరి 12, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలో మధ్యం ఏరులై పారుతున్నాయి. ఒక వైపు బెల్టు దందా మరో వైపు గుడుంబా దందా జోరుగా సాగుతోంది. మండలంలో ఎక్కడ చూసిన బెల్టు దుకాణాలు దర్శనమిస్తున్నాయి. దీనికి తోడు కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ధనార్జనే ద్యేయంగా నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతాల్లో రాత్రి, పగలు తేడా లేకుండా గుడుంబా కాస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా అనువుగా ఉన్న ప్రదేశాలు అయిన వాగులను ఎంచుకుని రాత్రి వేలల్లో కాస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పవర్ సప్లై సైతం ఏర్పాటు చేసుకుని గుడుంబా తయారు చేస్తుండంతో పలువురు విస్తుపోతున్నారు. ముఖ్యంగా రామచంద్రునిపేట, తిమ్మాపురం, మల్లూరు, రాజుపేట తదితర గ్రామాల్లో గుడుంబా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పక్క జిల్లా నుంచి సైతం గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనాలపై క్యాన్ లలో గుడుంబా తీసుకుని వచ్చి చిన్న చిన్న కిరాణా షాపులతో పాటు బెల్టు షాపులకు సప్లై చేస్తుండటంతో గ్రామాల్లో ఎక్కడ చూసినా గుడుంబా విక్రయాలే కనిపిస్తున్నాయి. మండలంలో బెల్టు దందా, గుడుంబా దందా యథేచ్ఛగా జరుగుతున్న పట్టించుకోల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు నిద్రావస్థలో ఉన్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత తతంగం జరుగుతున్న చూసి చూడనట్టు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి గుడుంబా విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



చాప కింద నీరులా విస్తరిస్తున్న గుడుంబా వ్యాపారం

గ్రామాల్లో గుడుంబా వ్యాపారం చాప కింద నీరులా విస్తరిస్తుంది. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో మళ్లీ గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. పచ్చని సంసారంలో చిచ్చులు మొదలు అవుతున్నాయి. మండలంలోని కొన్ని గ్రామాల్లో గత కొన్ని రోజులుగా గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. తనిఖీలు చేయాల్సిన అబ్కారీ శాఖ అధికారులు కనీసం ఆ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. దీనితో మూడు పువ్వులు, ఆరు కాయలు అన్న చందాగా గుడుంబా వ్యాపారం జరుగుతుంది.

**గుడుంబాకి బానిసై ప్రాణాలు కోల్పోతున్నారు**
**ఎంఆర్ పిఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్**

గుడుంబాకి బానిసై ప్రాణాలు కోల్పోతున్నారు, గుడుంబా అమ్మకాలపై అధికారులు స్పందించాలి. గ్రామాల్లో గుడుంబా విక్రయాలు జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి, నాటు సారకి బానిసై పేద, మధ్యతరగతి ప్రజలు రోడ్డు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించకపోవడం బాధాకరం. ఇక నైనా చర్యలు తీసుకోవాలి.

## ధర్మారంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి




గీసుగొండ జనవరి 12 మేజర్ న్యూస్ (సూర్య)స్వామి వివేకానంద జయంతి – జాతీయ యువ దినోత్సవం సందర్భంగా 16వ డివిజన్ ధర్మారంలో డివిజన్ నూతన అధ్యక్షురాలు జలిగపు ప్రసన్న ఆధ్వర్యంలో స్వామి వివేకానందునికి ఘన నివాళులు అర్పించి,పండ్లు పంపిణీ చేశారు.కాగా వరుసగా రెండు పర్యాయాలు డివిజన్ అధ్యక్షులుగా తన సేవలు అందించిన గోదాసి అశ్విని కుమార్ ఇటీవల జిల్లా కౌన్సిల్ మెంబర్ గా నియమించిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని నాయకులు జిల్లా కౌన్సిల్ మెంబర్ అశ్విని కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టి కొప్పుల రాంబాబు, జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి కుమార్,జిల్లా కామర్స్ సెల్ కన్వీనర్ ఆరె కుమార్, జిల్లా మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు బండారు కళ్యాణి, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకతాల శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇన్చార్జి లు బైకని వెంకటేష్, సబావత్ నాగరాజు, ల్యాద రాజేష్, బొమ్మగాని దిలీప్ కుమార్, సుంకరి రాజు, బైకని నాగరాజు, పొలబోయిన నవీన్, బలభద్ర సరిత, బూస రాజేష్, అశోక్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి

మంగపేట, జనవరి 12, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు రావుల జానకి రావు హాజరై వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశ ఖ్యాతిని, హైందవ సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయ వ్యక్తి స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జీ.టీ.ఏ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించిన మంత్రి సురేఖ




వరంగల్ జనవరి12 మేజర్ న్యూస్ (సూర్య) గవర్నమెంట్ టీచర్ అసోసియేషన్ (జీ.టీ.ఏ)నూతన సంవత్సర డైరీనీ పర్యావరణ,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ దుర్గం రవి,వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ప్రధాని కావాలని

గీసుగొండ జనవరి 12 మేజర్ న్యూస్ (సూర్య)కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాలని కోరుతూ 15 డివిజన్ కు చెందిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ల్యాదళ్ళ సుదర్శన్ అలిపిరి నుండి తిరుమల వరకు మొకాళ్ళ పై సుమారు మూడు వేల నాలుగు వందల మెట్లు ఎక్కి తన అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రధాని కావాలని వెంకన్న స్వామిని దర్శించుకున్నానని ,దేశ ప్రజలు రాహుల్ గాంధీ ని ప్రధాని గాచూడాలనుకుంటున్నారని తెలిపారు.



# రక్తదాన శిబిరానికి విశేష స్పందన

- స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేసిన 50 మంది దాతలు
- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సీఐ హరికృష్ణ, వైద్యులు డాక్టర్ ప్రియాంక, వరుణ్ మాధవ్
- ప్రగతి స్వచ్ఛంద సంస్థ సభ్యులను అభినందించిన సీఐ హరికృష్ణ
- మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని సూచించిన సీఐ





కమలాపూర్ జనవరి 12 మేజర్ న్యూస్ సూర్య : వివేకానందుని జయంతి జాతీయ యువజన ఉత్సవాన్ని పురస్కరించుకొని ప్రగతి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ రక్తదాన శిబిరాన్ని స్థానిక సీఐ హరికృష్ణ, వైద్యులు వరుణ్ మాధవ్, ప్రియాంక, యూత్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బాలసాని కుమారస్వామి, పబ్బు అశోక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ శిబిరంలో 50 మందికి పైగా రక్తదానం చేశారు. 25 సంవత్సరాల గా పలు స్వచ్ఛంద కార్యక్రమాలు సేవా కార్యక్రమాలతో పాటు ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరం





నిర్వహించడం అభినందనీయమని సిఐ హరికృష్ణ అన్నారు. ప్రతి ఆరు నెలలకోసారైనా రక్త దానం చేయడం ద్వారా కొత్త రక్తం వస్తూ మనిషి ఆరోగ్యవంతంగా ఉంటాడని అన్నారు. ప్రగతి స్వచ్ఛంద సంస్థ మరిన్ని సేవ కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 12న యువజన ఉత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని యూత్ అధ్యక్షులు కుమారస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



జఫర్ గడ్, జనవరి 12 మేజర్ న్యూస్ సూర్య:మండలంలోని రేగడి తండా గ్రామపంచాయతీ పరిధిలోని మా ఇల్లు ప్రజాధరణ అనాథాశ్రమంలోని విద్యార్థులకు బజ్జూరి సంతోష్ కుమార్-రేవతి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. జఫర్ గడ్ మండల కేంద్రానికి చెందిన సంతోష కుమార్ దంపతుల ప్రథమ పుత్రుడు జనక దత్త వర్ధంతిని పురస్కరించుకొని అతని జ్ఞాపకార్థం విద్యార్థులకు ఈ అన్న దాన కార్యక్రమాన్ని శనివారం రాత్రి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు గాదె ఇన్నయ్య పుష్ప మాట్లాడుచూ ఇరువై ఏండ్ల చిన్న వయస్సులోనే జనకదత్త రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడడం బాధకరమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. ఆర్యవైశ్య సంఘం నాయకులు గంధ సోమయ్య. శ్రవణ్ కుమార్ సోమేశ్వర్ మణికాంత్. వెంకన్న. శ్రీనివాస్ రాజు పూర్ణచందర్.సతీష్. హరి శంకర్. నాగరాజు కృష్ణమూర్తి. సుధీర్ రమేష్. నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## అట్టహాసంగా జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం

హనుమకొండ, జనవరి 12, మేజర్ న్యూస్ సూర్య: స్వామీ వివేకానంద జయంతిని పురస్కరించుకొని తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపక చైర్మన్,విశ్వ కళారత్న పోలోజు రాజకుమార్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని త్యాగరాజ గాన సభలో ఏర్పాటుచేసిన స్వామీ వివేకానంద జయంతి ఉత్సవాల కార్యక్రమానికి వరంగల్ కు చెందిన ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్ రికారడ్స్ గ్రహీత, విశ్వ కళావిరాట్ డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా శాంతి కృష్ణ మాట్లాడుతూ ప్రజాసేవనే పరమాత్ముని సేవగా భావించి నిస్సహాయులకు సహాయాన్ని అందజేయాలని స్వామీ వివేకానంద జాతీయ పురస్కార గ్రహీతలను కోరారు. ఘనమైన భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతుడు స్వామి వివేకానందుడని వారి మార్గాన్ని అనుసరించి మానవతా విలువల్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని కోరారు. వ్యవస్థాపక చైర్మన్, పోలోజు రాజకుమార్ మాట్లాడుతూ విభిన్న రంగాలలో,సమాజ సేవలో విశేష కృషి చేసిన వారిని గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక తరపున పురస్కారాలను ప్రధానం చేస్తున్నామని, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.అతిధుల సమక్షంలో సరస్వతీ మాత ఉపాసకులు డాక్టర్ దైవజ్ఞ శర్మ జ్యోతి ప్రజ్వలన గావించి ఉత్సవాలను ప్రారంభించి మాట్లాడారు.అనంతరం విభిన్న రంగాలలో విశేష కృషి చేసిన వారికి జాతీయ పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా విశిష్ట అతిధిగా హాజరైన గ్రేటర్



వరంగల్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ ను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పనపల్లి భాస్కరాచారి,ప్రఖ్యాత చిత్ర కళాకారుడు డాక్టర్ మండలి లక్ష్మణ బాబు,డాక్టర్ పోలోజు భాస్కరాచార్యులు,అమృత పూడి రేవతి,వివిధ రంగాలలో సామాజిక సేవలు అందిస్తున్న పలువురితో పాటు,పురస్కార గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.

# రంగుల హరివిల్లు సంక్రాంతి అయితే సాంప్రదాయ హరివిల్లు గోక లీలావతి ట్రస్ట్

## తల్లిదండ్రులను వృద్ధాప్యంలో తల్లిలా ప్రేమగా చూసుకోవాలి

## ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట,జనవరి 12, మేజర్ న్యూస్ ( సూర్య): తల్లిదండ్రులను వృద్ధాప్యం లో పిల్లలు ప్రేమ, ఆప్యాయతగా చూసుకోవాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం రోజున గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి. ఈ సందర్భంగా పల్లె వాతావరణంలో ఏర్పాటు చేసిన ఎడ్ల బండ్లు, భోగి మంటలు, రంగవల్లులు కళాకారుల ఆటపాటలు, కోలాటాలను తిలకించారు. తదనంతరం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ పూర్వం నుండి తెలంగాణ ప్రాంతంలో జనవరి మాసంలో పంటలు అన్నీ చేతికి రావడం, ధాన్యం తో పాటు డబ్బు చేతికి అందుతుందని ఈ సందర్భంగా సంక్రాంతి వేల ఆనందంగా పండగ జరుపుకునేవారు, ఇంటి ముందు ముగ్గులు వేసుకొని బంధు మిత్రులతో పశుపక్షాయులతో ఆనందంగా గడిపే వాళ్ళమని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. తల్లి ప్రేమ గొప్పతనాన్ని ప్రజలతో పంచుకున్నారు ఎంఎల్ఏ. అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మన ప్రేమి అవార్డు గ్రహీత గోక రామస్వామి, గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ సెక్రెటరీ గోక వినోద్ బాబు స్వప్న, పెండెం రామానంద్



, మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# జాకారం ఫొటోగ్రాఫర్ కు నేషనల్ ప్రీమియం అవార్డు

### అందించిన హైకోర్టు జడ్జి చంద్రకుమార్, జబర్దస్త్ ఫేం శేషు

ములుగు రూరల్, జనవరి 12 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగు మండలం జాకారం గ్రామానికి చెందిన రేకులపెల్లి రాజేష్ కు నేషనల్ ప్రీమియం అవార్డు లభించింది. ఫొటో గ్రఫీ పీల్డ్ లో రాణిస్తున్న రాజేష్ బెస్ట్ ఎడిటర్, బెస్ట్ డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ విభాగంలో ఈ అవార్డు లభించింది. ఆదివారం హైదరాబాద్ బొగ్గులకుంట సరస్వత పరిషత్ ఆడిటోరియంలో జరిగిన నేషనల్ ప్రీమియం అవార్డు - 2025 లో హైకోర్టు జడ్జి చంద్ర కుమార్, జబర్దస్త్ కమెడియన్ షేకింగ్ శేషు, సంస్థ ఫౌండర్ పరిపెల్లి రవిశ్రీ, గౌరీ శ్రీ చేతులమీదుగా అందుకున్నారు. తాను యూట్యూబ్ లో వచ్చే ఫోక్ సాంగ్స్, డాక్యుమెంటరీ షూట్‌లకు మంచి ఫొటోగ్రఫీ నిర్వహించేవాడినని, అందుకుగాను ఈ అవార్డు లభించిందన్నారు. ఫొటోగ్రఫీపై మక్కువతో ఆరేళ్లుగా ఈ రంగంలో ముందుకు




పోతున్నానని, ఈ అవార్డు రావడంపట్ల సంతోషంగా ఉందన్నారు. మరెన్నో ప్రజాసేవా కార్యక్రమాలు చేస్తానని పేర్కొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి వేడుకలు

చిట్యాల, జనవరి 12 మేజర్ న్యూస్: ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఆదివారం బుర్ర అభిజ్ఞ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడని, పేర్కొన్నారు. స్వామి వివేకానంద సూక్తులు



యువతకు మార్గ నిర్దేశం చేస్తున్నాయని, విద్యార్థులు, యువకులు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని దేశ భక్తితో ముందుకు సాగుతూ సామాజిక సేవను అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల హాస్టల్స్ కన్వీనర్ బండ అచ్యుత్, చిట్యాల నగర సహాయ కార్యదర్శి బుర్ర అవినాష్ గౌడ్, చిట్యాల మండల కన్వీనర్ గుర్రపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మచ్చాపూర్ లో ఘనంగా ముగ్గుల పోటీలు



గీసుగొండ జనవరి 12 మేజర్ న్యూస్ (సూర్య)మండలములోని మచ్చాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా రాజీవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలను నిర్వహించి యూత్ అధ్యక్షులు వేల్పుల సురేష్ బహుమతులను ప్రదానం చేశారు.మొదటి బహుమతి లక్క మాధవి.రెండవ బహుమతి బుర్ర రుచిత.మూడవ బహుమతి మర్రి రిషిత ప్రత్యేక బహుమతులు సట్ల జ్యోతి,పత్తిపాక యశశ్విని తో పాటు ముగ్గుల పోటీలలో పాల్గొన్న 57 మందికి ప్రోత్సాహక బహుమతులను అందచేశారు.ఈ కార్యక్రమములో గీసుకొండ ప్రెస్ క్లబ్ అధ్యకులు వై.రాజేంద్ర ప్రసాద్,కోల కృష్ణమూర్తి, బానోత్ నరసింహ,మాజీ సర్పంచ్ బోడకుంట్ల ప్రకాశ్,ఐకేపీ సీసీ కోల శోభ, కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు లక్కర్స్ రవి కుమార్,దూపటి యుగేందర్,మర్రి కుమార స్వామి,సిఏలు నిర్మల, జ్యోతి,శోభ,సరిత, పత్తి పాక మిథున్, వీరగోనీ శరత్,సిద్ధార్థ, మహ్మద్ రఫీ,కోల సునీల్, బోడకుంట్ల కర్నాకర్ గ్రామ మహిళలు కోకిల,మాధవి, నర్మద,గణేష్,గాయత్రి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై అధికారుల సమీక్ష



గణపురం రూరల్ జనవరి 12 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు పథకాలపై ఆదివారం అధికారులు సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గణపురం తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి,స్పెషల్ ఆఫీసర్ జిల్లా వెటర్నరీ అధికారి ఏ. కుమార్ స్వామి ఎంపీడీవో, ఎల్ భాస్కర్ ఏపీవో సిహెచ్ రాజు, వ్యవసాయ అధికారి డి ఐలయ్య ల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని రైతు వేదికలో నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై ఈ సమావేశంలో చర్చించారు.రైతు భరోసా పథకంలో భాగంగా వ్యవసాయ యోగ్యం కానీ భూముల జాబితా తయారీఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా అర్హులకు వ్యవసాయ కూలీలను లబ్ధిదారులుగా గుర్తించేందుకు ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక మండల స్థాయిలో , గ్రామస్థాయిలో రెవెన్యూ, పంచాయతీ వ్యవసాయ శాఖ అధికారులతో సంబంధిత కమిటీలను ఏర్పాటు చేశారు. కమిటీలు పూర్తి సమాచారంతో ఈనెల 16 నుండి 20 వరకు ఫీల్ వెరిఫికేషన్ చేసి ముసాయిదా జాబితాను తయారు చేనునట్లు అధికారులు తెలిపారు తేదీ 21 నుండి 24 వరకు గ్రామాల వారీగా గ్రామసభలు ఏర్పాటు చేసి ఫీల్ వెరిఫికేషన్ ద్వారా తయారుచేసిన ముసాయిదా జాబితాలను గ్రామసభలు పరిశీలనకు, అభ్యంతరాలు తెలుపేందుకు ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు.



## సమ్మయ్యను సన్మానించిన ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి టౌన్ జనవరి 12 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు రచయిత డాక్టర్ తాళ్లపల్లి వెంకట సమ్మయ్య గౌడ్ ను ఆదివారం భూపాలపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రొబెల్ పాఠశాల డైరెక్టర్ ల్యాదల్ల యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి మహిళ ఉపాధ్యక్షురాలు సుగుణను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



కాటారం, జనవరి 12, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర మహిళా పిసిసి ఉపాధ్యక్షురాలు గా ఎన్నికైన ఆంగోత్ సుగుణను కాటారం మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కాటారం మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పిటిసి ఆంగోత్ సుగుణకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలుగా ఇటీవల నియమించారు. ఆంగోత్ సుగుణ రాష్ట్ర మహిళా ఉపాధ్యాయురాలు గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం కాంగ్రెస్ నాయకులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, మండల అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి, మంత్రి ప్రభాకర్, బెడ్కా గౌరక్క, అయిత శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

### బిజెపి మండల అధ్యక్షులు నవీన్ రావు



గణపురం రూరల్ జనవరి 12 మేజర్ న్యూస్ సూర్య: స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శమని బిజెపి గణపురం మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు అన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా గణపురం మండల కేంద్రంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సోమా దామోదర్ జిల్లా కౌన్సిల్ మెంబెర్ మిట్ట కుమార్ , బూత్ అధ్యక్షులు వడ్డెం రాజశేఖర్, సాయి కుమార్ బీజేపీ సీనియర్ నాయకులు ఎన్నిండ్ల సమ్మయ్య, కర్రే కొమురయ్య,డాకూరి కృష్ణా రెడ్డి, జెట్టి శివ, రాణి,మేకల సమ్మయ్య, రాజ శేకర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు




స్టేషన్ ఘనపూర్, జనవరి 12, మేజర్ న్యూస్ (సూర్య): స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఏబీవిపి ఆధ్వర్యంలో జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివుని పల్లి గ్రామంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎబివిపి మండల కన్వీనర్ బూర్ల ఉమేష్ మాట్లాడుతూ మన దేశ సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని అన్నారు.ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని మంచి మార్గంలో నడవాలని కోరారు. యువత మద్యం, డ్రగ్స్ వంటి చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగిస్తూ యువత దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్,వంశీ,నవీన్,రాజేష్ తదితరులు

### ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నుండి

# అంబేద్కర్ విగ్రహం వరకు మాదిగల చైతన్య రథయాత్ర

### హైదరాబాద్లో వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహాకళా ప్రదర్శన

### ఫిబ్రవరి 7న కార్యక్రమానికి మాదిగలంతా కదలిరావాలని పిలుపు

ఏటూరునాగారం జనవరి 12.మేజర్ న్యూస్ సూర్య: మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ వెయ్యి గొంతులు లక్ష డప్పులు మాదిగల మహా సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కళా చైతన్య యాత్ర నిర్వహించారు. 30 సంవత్సరాల వర్గీకరణ పోరాటం చివరి సమయంలో అమలు కోసం మరొక ఆత్మగౌరవ పోరాటం చేయాలనీ, 59 కులాల హక్కులు సమాన సామాజిక న్యాయం కోసం ప్రతి మాదిగబిడ్డ డప్పుతో కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళా నాయకులు రాష్ట్ర కోఆర్డినేటర్ గోల్కొండ బుచ్చన్న. వెయ్యిగొంతులు లక్ష డప్పులు ములుగు జిల్లా అధ్యక్షులు రేలా కుమార్.మడిపల్లి శ్యాంబాబు మాదిగ






యం స్ పి ములుగు జిల్లా అధ్యక్షులు.యం స్ పి రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి మాదిగ జిల్లా అధ్యక్షులు పుల్లూరి కర్ణాకర్ మాదిగ.వావిలాల సాంబశివరావు మాదిగ యం స్ పి జిల్లా ఉపాధ్యక్షులు ఏంపల్లి శంకర్ మాదిగ యం స్ పి జిల్లా నాయకులు దేపాక సతీష్ మాదిగ యం స్ పి జిల్లా నాయకులుపడిదల సతీష్ మాదిగయం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు వావిలాల ఎల్లయ్య మాదిగ యం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులుఏంపల్లి జాషువా మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వావిలాల చంద్రరావుమాదిగ యం ఇ ఫ్ జిల్లా నాయకులు ఏంపల్లీ అబ్బాస్.ఎల్లయ్య మాదిగమామిడి రాంబాబు మాదిగ మండల నాయకులు దేపాక శ్రీరామ్ మాదిగ వావిలాల రామ్ నర్సయ్య వావిలాల ముత్తయ్య మాదిగ వావిలాల కొమురయ్య మాదిగ.మామిడి జయబాబుకొప్పుల వెంకన్న మాదిగ.మహిళా నాయకురాలు చెన్నం లాలమ్మ .ఆదిలక్ష్మి ఎంపల్లి ఉమా.గద్దర్. యకయ్య. రాగుల శంకర్. మోతే రమేష్. మందపెల్లి.నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలు



స్టేషన్ ఘనపూర్, జనవరి 12,మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్ర అలాగే జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అనుమతితో జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 11,12,13 తేదీలలో నిర్వహిస్తున్న 17 వ రాష్ట్ర స్థాయి ఓపెన్ టు ఆల్ కబడ్డీ క్రీడోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా రెండో రోజైన ఆదివారం జరిగిన క్రీడలలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కూన రాజు మాట్లాడుతూ యువత చెడు మార్గాలకు వెళ్లకుండా క్రీడలపై దృష్టి సారించడానికి గత 16 సంవత్సరాలుగా ఈ క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. క్రీడల వల్ల క్రీడాకారులు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించ వచ్చని తెలిపారు.క్రీడల వల్ల శరీర దారుఢ్యాతో పాటు,మానసిక ఉల్లాసం,క్రీడాకారుల మధ్య స్నేహ భావం పెరుగుతుందన్నారు. క్రీడాకారులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని నిరంతరం సాధన చేయాలని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో చాగల్లు గ్రామం కబడ్డీకి పుట్టినిల్లుగా పేర్గాంచిందని తెలిపారు.ఎంతో మంది జాతీయ క్రీడాకారులను అందించిన ఘనత తమ గ్రామానికి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్వాగత్ యూత్ గౌరవాధ్యక్షుడు పోగుల సారంగపాణి, యూత్ అధ్యక్షుడు కూన రాజు,ఉపాధ్యక్షుడు రామంచరాజు, కార్యదర్శి కూన రమేష్, కోశాధికారి అన్నెపు అనిల్,సహాయ కార్యదర్శి సోన్నాయిల ప్రజెస్,స్పోర్ట్స్ సెక్రెటరీ అల్లాడి అనిల్,సాంస్కృతిక



కార్యదర్శి దోమల అరుణ్, వడ్లకొండ కిషోర్,కార్య వర్గ సభ్యులు సోన్నాయిల సురేష్,రంగు యాకయ్య,మాజీ ఉపసర్పంచ్ పొన్న రజిత రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపూరి ప్రభాకర్,సంపత్ రాజ్, పొన్న రాజేష్,పీఈటీలు చందర్,అన్నెపు కుమార్,చింతకింది సుధాకర్,రాజు తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నిరుపేదలకు న్యాయం



### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

శాయంపేట, జనవరి 12, ( సూర్య న్యూస్) : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని గోవిందాపూర్ గ్రామంలోని మంచినీటి బావి కి రూ. 2.20 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన విద్యుత్ మోటారును ఆయన ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో 24మంది. లబ్దిదారులకు రూ.7,03,500 విలువ గల సీఎం సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రజా ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమం. ఆరోగ్యం పట్ల సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తుందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థికసాయం అందిస్తుందని తెలిపారు. సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు.రాష్ట్రంలో విద్య, వైద్యం కొరకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణీంద్ర, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ కమిటీ మెంబర్ బాసని




చంద్రప్రకాష్, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు చిందం రవి, బాసాని మార్కండేయ, శాంత రవి, వలి హైదర్, కట్టయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మీ నరసింహుని కళ్యాణం



గీసుగొండ జనవరి12 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని గీసుగొండ గుట్టపై వెలసియున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణం ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి లతో శనివారం రాత్రి ఆలయ అర్చకులు వేదాంతం వెంకట నరసింహచార్యులు,వెంకట మురళి కృష్ణ చార్యులు ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.కళ్యాణంలో ఆలయ కమిటీ చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి మంజుల దంపతులు,వైస్ చైర్మన్ చాడ సంజీవరెడ్డి దంపతులు,స్థానికులు ముత్తినేని గోపాల్ దంపతులు,డాక్టర్ తుప్పరి నరసింహస్వామి దంపతులు పాల్గొన్నారు.

## గంగదేవిపల్లిలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

గీసుగొండ జనవరి 12 మేజర్ న్యూస్ (సూర్య): ఆదర్శ గ్రామం గంగదేవి పల్లి గ్రామంలో 14వ తేదీ( సంక్రాంతి )రోజు నుండి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు ఆర్గనైజర్ మాడిశెట్టి రాముడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల టీమ్ సభ్యులు 13 వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు తమ పేర్లు 9908945149 నెంబర్ కు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ గా నియమితులైన వసంత శ్రీనివాస్

### శాలువతో సన్మానించి అభినందించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి దనసరి సూర్య



ఏటూరునాగారం. జనవరి 12.మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండలం చల్పాక బనాజి బంధం గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్ ని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ గా మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడమైనది, రవాణా శాఖ డైరెక్టర్ గా నియమితులైన వసంత శ్రీనివాస్ గారిని శాలువాతో సన్మానించి అభినందించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్య ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు,ములుగు జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువజన, మహిళా నాయకురాలు,మాజీ ప్రజాప్రతినిధులు,అన్ని అను బంధ సంఘాల నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రానున్నది బీజేపీ ప్రభుత్వం

### -బీజేపీ మండల అధ్యక్షుడు రావుల జానకి రావు



మంగపేట, జనవరి 12, సూర్య (మేజర్ న్యూస్):తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వం అని బీజేపీ పార్టీ నూతన మండల అధ్యక్షుడు రావుల జానకి రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో ఆయనకు మండల నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రావుల జానకి రావు మాట్లాడుతూ దేశ రక్షణ, శ్రేయస్సు కోసం బీజేపీ పని చేస్తోందని తెలిపారు. యువతతో పాటు ప్రతీ ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంబురాల పండుగొచ్చే



సూర్య బ్యూరో , జనవరి 12, మేజర్ న్యూస్ సూర్య, సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే సంక్రాంతి పండుగ రానే వచ్చింది. పల్లె, పట్టణమనే తేడా లేకుండా ప్రతి ఇంటా పండుగ సందడి మొదలైంది. మహిళలు ఇప్పటికే ఘుమఘుమలాడే పిండి వంటకాల తయారీలో నిమగ్నమైన్నారు. వారం ముందు నుంచే పలు స్వచ్ఛంద సంస్థలు, కళాశాలలు, పాఠశాలల్లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. మరో వైపు సెలవులు రావడంతో చిన్నారులు గాలి పటాలతో సందడి చేస్తున్నారు. వీటి విక్రయాలు ఊపేందుకున్నాయి. సంక్రాంతి పండుగ అంటేనే అధ్యాత్మికత, అహారం, ఆరోగ్యం మేలు కలయికగా ఉంటాయి. అందుకే ప్రతి ఇంటా సంబరాలతో పాటు పిండి వంటలకు ప్రాధాన్యతనిస్తారు. చలి కాలం కావడంతో ఆరోగ్య సమస్యలు వెంటాడుతాయి. అందుకే శరీరానికి అవసరమైన ఔషధ గుణాలు మెండుగా లభించే పిండి వంటలు తయారు చేస్తారు. సూర్యుడు ఒక్కో నెలలో ఒక్కో రాశిలోకి ప్రవేశిస్తారు. అలా ప్రవేశించడాన్ని సంక్రాంతి అంటారు. సూర్యుడు ధనస్సు రాశి నుంచి మరక రాశి లోకి ప్రవేశించిన సందర్భంగా మకర సంక్రాంతి అంటారని అర్చకులు తెలిపారు.

### మూడు రోజుల పండుగ...

మూడు రోజులు ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి. మొదటి రోజు భోగి, రెండవ రోజు సంక్రాంతి, మూడో రోజు కనుమ పండుగగా జరుపుకుంటారు. ఇంకొన్ని ప్రాంతాల్లో నాలుగో రోజు ముక్కనుమగా జరుపుకుంటారు. మొదటి రోజు భోగి మంటలతో ఊరువాడ సందడిగా గడపనున్నారు. సంక్రాంతి పండుగ భోగితో ప్రారంభమవుతుంది. భోగి అంటే భోగభాగ్యాలు అనుభవించే రోజుగా జరుపుకోవటం అనవాయితీ అనే వ్యాఖ్యలు వ్యక్తం చేస్తున్నారు. పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలికేందుకు భోగి పండుగ. బద్ధకం , అశ్రద్ధ, చెడు తలంపులను ఈ భోగి మంటలలో వేసి సంతోషం , అప్యాయతలతో కూడుకున్న జీవితాన్ని ప్రారంభించుకోవడం ఈ పండుగ పరమార్థమని అర్చకులు తెలిపారు. ఇక ఇదే రోజు పిల్లలకు బోగి పండ్లు పోయటం అనవాయితీగా వస్తోంది.

### నోరూరించే పిండి వంటలు...

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఇల్లు పిండి వంటకాలతో ఘుమ ఘుమ లాడుతుంది. సంక్రాంతి పండగలో కొత్త బియ్యంతో వివిధ రకాల పిండి వంటలు తయారు చేస్తారు. సంక్రాంతి అనగానే ముందుగా గుర్తు చ్చేవి అరసలు. బెల్లంతో తయారు చేసే అరిసెలు ఆరోగ్యానికి మంచిది. కొత్త బియ్యపు పిండి , నూనె , బెల్లం , నువ్వులతో అరిసెలు తయారు చేస్తారు. అదేవిధంగా బియ్యపు పిండి , నువ్వులు వేసి సకినాలు చేస్తారు. పండుగకు కొన్ని రోజుల నుంచి ధనిక , పేద అనే తేడా లేకుండా పిండి వంటలు తయారు చేస్తున్నారు. కూలీలు, రైతు కుటుంబాలు, ఉద్యోగాలు చేసే మహిళలు సైతం అన్ని పనులను పక్కన బెట్టి పిండి వంటకాల పనుల్లో బీజీ బీజీగా మారిపోయారు. ఎవరికి వారే కాకుండా ఇరుగుపొరుగు వారందరూ కలిసి ఒక రోజు ఒక్కరి ఇంట్లో మరో రోజు మరొకరి ఇంట్లో సకినాలు తయారు చేస్తున్నారు. సరదాగా కబుర్లు చెప్పుకుంటూ అలసట లేకుండా రుచికరమైన పిండి వంటకాలు సిద్ధం చేస్తున్నారు.



### రంగువళ్లలతో ముంగిళ్లకు శోభ...

పండుగ సమీపించడంతో యువతులు ముగ్గులు వేయడంలో నిమగ్నమయ్యారు. ముంగిళ్ల ను రంగ వళ్లలతో తీర్చిదిద్దేందుకు అవసరమైన సామాగ్రిని సిద్ధం చేస్తున్నారు. మరో వైపు నేడు భోగి సందడి సందర్భంగా పలు గ్రామాల్లో భోగి మంటలు వేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

### షాపింగ్ మాళ్లు, మార్కెట్లు కిటకిట...

పండుగ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా షాపింగ్ మార్ట్ కిటకిటలాడాయి. ఊళ్ల కు వెళ్లే వారు ముందస్తుగా షాపింగ్ చేసుకోవడానికి అసక్తి చూపించారు.. ముఖ్యంగా దుస్తులు , కిరాణం షాపుల్లో సందడి నెలకొంది. స్థానిక మార్కెట్లలో జనాలతో సందడి నెలకొంది.

### ఉమ్మడి జిల్లా అంతటా సందడి....

పెద్ద పండుగగా పిలుచుకునే సంక్రాంతికి ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా స్వస్థలాలకు చేరుకుంటారు. దీంతో వచ్చి వెళ్లే వారి తో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు రద్దీగా కనిపించాయి. పిండి పంటలు చేయడంలో మహిళలు బిజీబిజీగా ఉంటారు. అలాగే విద్యా సంస్థలకు సెలవులు ఇవ్వడంతో చిన్నారులు గాలి పటాలు ఎగుర వేశారు. ఇంకా ఇళ్ల ముందు ముగ్గు వేసేందుకు రంగులు, పూజ ద్రవ్యాల అమ్మకాలతో వ్యాపార కూడళ్లలో సందడి నెలకొంది.



## ఐనవోలు మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే, టీజీ క్యాబ్ చైర్మన్

ఐనవోలు, జనవరి 12, మేజర్ న్యూస్ సూర్య:ఐనవోలు మల్లిఖార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు లు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేకి, ఆలయ ఉత్సవ కమిటీకి చైర్మన్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహా నగర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

### వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి



వరంగల్ ప్రతినిధి జనవరి12 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ మహా నగర ప్రజలందరికీ నగర మేయర్ గుండు సుధారాణి భోగి, సంక్రాంతి, కనుమ పండగ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ నగర వాసులలో ఆనందమయ స్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా శ్రేయస్సు చేకూరాలని,కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంట్లో ఆనందోత్సాహాలతో సంక్రాంతి వేడుకలు నిర్వహించుకోవాలని , ఆరోగ్య ఐశ్వర్యాలు ప్రసాదించాలని భగవంతుణ్ణి ఈ పండగ సందర్భంగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ ప్రతినిధి జనవరి12 మేజర్ న్యూస్(సూర్య): భోగి ,మకర సంక్రాంతి ఆనందంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా ప్రజలను కోరారు. భోగభాగ్యాలతో సిరి సంపదలతో ప్రజలందరూ ఆనందంగా ,సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి జిల్లా ప్రజలలో నూతన కాంతులు తీసుకురావాలని, ఆనందోత్సాహాలతో సంక్రాంతి జరుపుకోవాలని సంక్రాంతి సందర్భంగా జిల్లా ప్రజలతోపాటు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వామి వివేకానందనీ యువత ఆదర్శంగా తీసుకోవాలి

చిట్యాల, జనవరి 12 మేజర్ న్యూస్: స్వామి వివేకానంద ను యువత ఆదర్శంగా తీసుకొని పని చేయాలని బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీజేవైఎం మండల అధ్యక్షులు మైదం శ్రీకాంత్ ఆధ్వర్యంలో వివేకానంద 162 జయంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వివేకానంద యువతకి స్ఫూర్తి ప్రదాత అని, దేశ ప్రతిష్టను విశ్వ వ్యాప్తం చేసిన చైతన్య మూర్తి అని పేర్కొన్నారు. భారతదేశం కోసం ధర్మం కోసం నిరంతరం పాటుపడిన స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, గుండ సురేష్, ఓల్లాల ప్రవీణ్, గురవు రవీందర్, శ్రీహరి, గజనాల రవీందర్, సాద సదానందం, పిట్టల నాగరాజు, లటికే స్వామి, కిషోర్, బండి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా 2కె రన్







## సమాజ సేవలో యువకులు ముందుండాలి

## సమాజానికి హానికరమైన డ్రగ్స్ ను ధ్వంసం చేయాలి

## బిజెవైఎం అధ్వర్యంలో జరిగిన 2కె రన్ కు కదిలిన యువత

## బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్ ప్రతినిధి జనవరి12 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం ఖిలా వరంగల్ క్రీడా మైదానంలో స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్ ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత లక్ష్యంతో 2కె రన్ ను ఖిలా వరంగల్ క్రీడా మైదానం నుండి కుష్మహల్ వరకు 2కె రన్ కార్యక్రమానికి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు లు అతిథిలుగా పాల్గొని 2కె రన్ ను జెండా ఊపి ప్రారంభిచారు.ఈ సందర్భంగా వారు యువకులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ యువత విలువలతో కూడిన జీవితం అనుభవించాలన్నారు. సమాజానికి హానికరంగా మారిన డ్రగ్స్ ను ధ్వంసం చేయాలని పిలుపునిచ్చారు.మత్తు వదలరా మిత్రమా అనే ట్యాగ్ లైన్ ప్లకార్డులతో యువత ఉత్సహంగా రన్ లో పాల్గొన్నారు. అనంతరం జరిగిన క్రికెట్ మ్యాచ్ ని టాస్ వేసి ప్రారంభించారు. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి పదాదికారులు, బీజేవైఎం నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




తరిగొప్పుల జనవరి 12 మేజర్ న్యూస్ (సూర్య) : జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 2005 -06 చదువుకున్న విద్యార్థులు ఆదివారం రోజున ఆత్మీయ సమ్మేళనాన్ని వైభవంగా నిర్వహించారు పూర్వ విద్యార్థులు ఒకరికొకరు కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకొని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ నాటి రోజుల్లో మౌలిక సదుపాయాలు అంతంత మాత్రమే ఉన్నాయని ఆ రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు 20 సంవత్సరాలు తర్వాత కూడా తమను గుర్తుంచుకొని పాఠశాలకు పిలిపించి సత్కరించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని ఉపాధ్యాయులు తెలిపారు విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు క్రమశిక్షణతోనే ఈరోజు మేము ఈ స్థాయిలో ఉన్నామని వారు తెలిపారు ఉపాధ్యాయులు చంద్రశేఖర్ శ్రీనివాస్ గ్రేసమ్మ సాంబయ్య అరుణ శ్రీ చారి సాంబయ్య ఉపాధ్యాయ బృందంతోపాటు పూర్వ విద్యార్థులు నాగార్జున్ నాగరాజు రాజు రవి కుమార్ చంద్రశేఖర్ నరేష్ ప్రశాంత్ రాజలింగం రాజకుమార్ రమా శ్వేత మాధవి రజిత కవిత మమత సంధ్య పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# పతంగులు ఎగురవేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

### విద్యుత్ శాఖ డిఈఈ వై రాంబాబు



స్టేషన్ ఘనపూర్, జనవరి 12,మేజర్ న్యూస్(సూర్య): పతంగులు ఎగురవేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని డిఈ ఆపరేషన్ స్టేషన్ ఘనపూర్ వై. రాంబాబు ఒకప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాలు, మైదానాల్లో మాత్రమే పతంగులు ఎగరవేయాలమన్నారు. విద్యుత్ లైన్ల వద్ద, ట్రాన్స్ఫార్మర్లు, సబ్ స్టేషన్ల వద్ద గాలిపటాలు ఎగరవేయడం ప్రమాదకరమని తెలిపారు.కాటన్ మాంజాలను, గ్లాస్ కోటింగ్ లేనివి మాత్రమే వాడాలని, నైలాన్, సింథటిక్ మాంజాలను వాడకూడదన్నారు.మెటాలిక్ మాంజాలకు కరెంట్ పాస్ అవుతుందని అవి విద్యుత్ లైన్లపై పడితే కరెంట్ షాక్ గురయ్యే ప్రమాదం ఉందన్నారు.పొడి వాతావరణంలో మాత్రమే పతంగులు ఎగరవేయాలని, తేమ వాతావరణంలో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు.పతంగులు, మాంజాలు విద్యుత్ లైన్లపై పడ్డప్పుడు వాటిని వదిలేయాలని అలాకాకుండా వాటిని లాగితే కరెంట్ తీగలు ఒకదానికొకటి తగిలి ప్రమాదం జరగొచ్చని పేర్కోన్నారు. బాల్కనీ, గోడల మీద నుంచి పతంగులు ఎగురవేస్తే కింద పడిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. పతంగులు ఎగరవేసేటప్పుడు పేరెంట్స్ తమ తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని హితవు పలికారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



కాటారం, జనవరి 12, మేజర్ సూర్య న్యూస్: స్వామి వివేకానంద జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ కాటారం మండల శాఖ అధ్యక్షుడు పాగే రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు... మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దగల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద ఆశయాల సాధన కోసం పని చేయాలని, దేశం ధర్మం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. .ఈ కార్యక్రమం లో సెన్సార్ బోర్డు సభ్యుడు దుర్గం తిరుపతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మన భాస్కర్ రెడ్డి, నాయకులు జిల్లెల్ల శ్రీశైలం, మంత్రి సునీల్,బొంతల రవి,బొడ్డు శివ, చీర్ల అశోక్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 12 మేజర్ న్యూస్: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ యువజన ఉత్సవాల్లో భాగంగా కలెక్టరేట్, లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డి వై స్ ఓ రఘు గౌడ్ వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సన్మార్గం వైపు పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్ రెడ్డి,బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీంద్ర చారీ, తైక్వాండో అసోసియేషన్ దిలీప్, శ్రీకాంత్, వాలీబాల్ కృష్ణ, కార్యాలయ సిబ్బంది శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రేగొండలో స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు

### యువతకు స్ఫూర్తిగా,మార్గ నిర్దేశకుడిగా

### స్వామి వివేకానంద జీవితం

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపెల్లి పాపయ్య

రేగొండ,జనవరి 12,మేజర్ న్యూస్(సూర్య): భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో ఆదివారం భాజాపా నాయకులు వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపెల్లి పాపయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పాపయ్య మాట్లాడు తూ... భారతదేశ ఖ్యాతిని,మన సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా





చాటిచెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. భారతదేశంలోనూ ,పాశ్చాత్య దేశాలలోనూ తన గురువు రామకృష్ణ పరమహంస పేరు మీదుగా రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠాలను స్థాపించి ఎందరో విద్యావంతులను సమాజసేవకు అంకితం చేశారన్నారు. యువతకు స్ఫూర్తిగా, మార్గ నిర్దేశకుడిగా నిలిచిన స్వామి వివేకానంద జీవితం మనకెంతో స్ఫూర్తిదా యకమని అన్నారు. ఇనుప కండరాలు,ఉక్కు నరాలు,వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం అని వివేకానంద చెప్పిన మాటలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపెల్లి ప్రసాదరావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పోలసాని తిరుపతిరావు, జిల్లా కార్యదర్శి సుంకరి మనోహర్, జిల్లా నాయకులు మెతుకుపెల్లి బుచ్చిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి, భాజపా ఉపాధ్యక్షులు సత్తనపెల్లి శ్రీధర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం రమేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు దయ్యాల కిరణ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు చావటి సంతోష్, ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి బానోతు రాజేందర్, బూతు అధ్యక్షులు రాజు,నరహరి,శంకర్, సాదు దేవేందర్,మెరుగు దేవేందర్ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరిలో ఉన్న నిఘూడమైన శక్తిని వెలికితీసేదే విద్య

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు బలరాం

### విద్యార్థి, రాజకీయ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో

### వివేకానంద జయంతి వేడుకలు

ములుగు రూరల్, జనవరి 12 ( మేజర్ న్యూస్ సూర్య) : ప్రతీ ఒక్కరిలో దాగి ఉన్న నిఘూడమైన శక్తిని వెలికితీసేదే విద్య అని వివేకానందుడు తెలిపిన విషయాలను గుర్తెరిగి విద్యావ్యాప్తికి కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. వివేకానందుని జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవంలో భాగంగా ఆదివారం ములుగులో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాయంచు నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివేకా నందుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువతపై అత్యంత ప్రభావాన్ని చూపిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అన్నారు. ఎంచుకున్న లక్ష్యం ఏదైనా సాధించగలననే ఆత్మవిశ్వాసాన్ని కలిగి ఉండాలన్నారు. మత్తు పదార్థాల బానిసత్వంలో కొట్టుమిట్టాడుతున్న యువతలో బలమైన ఆత్మవిశ్వాసం కలిగించాలన్నారు. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్రతుల్యమైన మనసు కలిగి ఉండాలని, దేశ హితం కోసం కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర యస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారీ, జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణాకర్, అధికార




ప్రతినిధి సూర్యాదేవర విశ్వనాథ్, కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్, నాయుకలు దొంతిరెడ్డి రవి రెడ్డి, ఇమ్మడి రాకేష్, గాదం కుమార్, బైకాని మహేందర్, పాపిరెడ్డి, హేమాద్రి, కటయ్య, భిక్షు గౌడ్, అప్పని సురేష్, తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థి, కుల సంఘాల ఆధ్వర్యంలో వివేకానంద వేడుకలు**

ములుగులోని జూనియర్ కాలేజీ ఆవరణలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో 162వ స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మేడుదుల మమన్ వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వివేకానందుకు యువతకు స్ఫూర్తి అని, దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వరుణ్, నితిన్, భారత్, జహీర్, నిర్మల్, వంశి, అరుణ్ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెసనల్స్ అసోసియేషన్ (మెపా) జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ఆధ్వర్యంలో వివేకానందుని జయంతి వేడకలు జరిగాయి. జాతీయ యువజన దినోత్సవంలో భాగంగా చిత్రపటానికి పూలమాలవేసి దేశం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెపా జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్, గౌరవ అధ్యక్షుడు బండి రాజు, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఎర్ల వెంకన్న, మెపా ములుగు జిల్లా నాయకులు భూమ నరేష్, కల్లెబోయిన కిరణ్, మేకల రమేష్, చొప్పరి రాజేందర్, కుక్కల కౌశిక్, అరవింద్, రఘు, రాజు, అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.






# స్థానిక ఎన్నికల్లో గులాబీ సత్తా చాటాలి

### సంక్షేమ పథకాలు అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం

### ములుగు బీఆర్ఎస్ పార్టీ ములుగు

### నియోజకవర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతి



తాడ్వాయి జనవరి 12మేజర్ న్యూస్ సూర్య: స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సంక్షేమ పథకాల పేరుతో ఆశ చూపుతోందని ములుగు జడ్పీ మాజీ చైర్ పర్సన్, ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ఆరోపించారు. మండలంలోని మేడారంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ప్రకటిస్తామన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్నప్పటికీ నేటికీ ఆరు గ్యారెంటీలు 420 హామీలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలకు కేరాఫ్ గా మారాడని విమర్శించారు. జనవరి 26 నుంచి సంక్షేమ పథకాలను అమలు చేయబోతున్నట్లు ప్రకటించడం ప్రజల దృష్టిని మరల్చడమేనని ఆరోపించారు.

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో గ్రామాల్లో సర్వేలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు.రేవంత్ రెడ్డి సర్కార్ గడిచిన ఏడాది కాలంలోనే లక్ష కోట్ల అప్పు చేసిందన్నారు. నాడు కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ ఫలాలు కళ్ల ముందు కనిపిస్తున్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో దాడులు, దౌర్జన్యాలు అక్రమ కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు.రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.గులాబీ సైనికులు స్థానిక ఎన్నికల్లో కష్టపడి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని బడే నాగు జ్యోతి కోరారు. స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీఎంపిక దండుగుల మల్లయ్య, దిడ్డి మోహన్ రావు, రామసాయం శ్రీనివాసరెడ్డి, ముంద్రాతి రాజమౌళి కొండూరి నరేష్ జీడి బాబు, గోపన బోయిన కొమరయ్య,పాయం నర్సిం గరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దండుగల మల్లయ్య,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ కాక లింగయ్య,మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, దిడ్డి మోహన్ రావు,కొండూరి నరేష్, మాదారి రామయ్య ,ముంద్రాతి రాజ మొగిలి, ఎనగందుల బాపిరెడ్డి ,చిడం బాబురావు,సిద్దబోయిన శివరాజు ,మేడిశెట్టి నర్సంమ్మయ్య,దానుక నర్సింగరావు, గజ్జల సమ్మయ్య, గోపాల్ రెడ్డి నరేష్ ఎల్లయ్య విక్రమ్ సత్యం సమ్మయ్య ఇరుప విజయ,లక్ష్మీనర్సు, దేవేందర్,రాజేందర్, రోహిత్, శ్రీధర్ ,మహేష్, వెంకటేశ్వర్లు ,కాంతారావు, రమేష్ ,బాబురావు, నర్సింగారావు, భాస్కర్ ,రామ్మూర్తి,లక్ష్మీ సమ్మయ్య ,రాములు, వెంకటేశ్వర్లు,నవీన్ ,జంపయ్య, మధు,పుల్లయ్య, రాజు, సాంబశివరావు, అరుణక్క, ఇంద్రారెడ్డి, రజనీకర్ రెడ్డి,వసంతారావు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### దేశ రాజకీయాలలో కీలక పాత్ర పోషించేది యువతే

### మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ ప్రతినిధి జనవరి 12 మేజర్ న్యూస్ సూర్య: భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో మాజీ చీఫ్ విప్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తును మార్చేది యువతే అని ప్రపంచంలో ఏ దేశానికి లేని శక్తి భారత దేశానికి ఉందని, అది ఈ దేశ యువతే అని అన్నారు.యువత దేశ భక్తితో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రపంచ దేశాలకు భారతదేశ ఔనత్యాన్ని చాటిచెప్పిన మహనీయుడు వివేకానంద అని కొనియాడారు.భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను, హైందవ ధర్మాన్ని విలువలను వ్యాప్తి చేసిన వారు వివేకానంద అని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, జోరిక రమేష్, నాయకులు రవీందర్ రావు, పరుశురాములు, సౌరం రఘు, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, పబ్బోజు శ్రీకాంతాచారి, వీరస్వామి, నాయకులు రామ్మూర్తి, రఘు, పానుగంటి శ్రీధర్, పెద్ది రాజు, రఘు, రమేష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక డంప్ స్వాధీనం

రేగొండ, జనవరి 12,మేజర్ న్యూస్ (సూర్య): అక్రమంగా నిలువ చేసిన ఇసుక డంప్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో పోలీసులు గస్తీ నిర్వహిస్తుం డగా ఇసుక నిలువ చేసిన డంప్ కనిపించింది. వివరాలు తెలుసుకోగా ఇసుక డంప్ కు ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడం తో స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతరం స్వాధీనం చేసుకున్న ఇసుక డంప్ ను రెవెన్యూ అధికారులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎవరైనా అక్రమంగా ఇసుక డంప్ చేయడం గాని తరలించడం గాని జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బీఆర్ఎస్ గ్రామ కమిటీ నియామకం



చిట్యాల, జనవరి 12 మేజర్ న్యూస్: మండలంలోని కొత్తపేట గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామ కమిటి అధ్యక్షులుగా తిరునహరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా జాలిగపు తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా బాసాని ఓదెలు, కార్యదర్శిగా బోలవెన రవి, కోశాధికారిగా మొగిలి సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిగురు రాజు కుమార్, ముఖ్య సలహా దారులుగా తోట రాజయ్య, మ్యాకల మొగిలి, దొంగారి రామన్న, నూనెటి రవి, తొర్నే రాజు లను ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ అనుబంధ విభాగాల కమిటీల ను ఏర్పాటు చేసినట్లు మండల అధ్యక్షులు రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్ యాదవ్, సీనియర్ నాయకులు పిట్ట సురేష్, మడికొండ రవీందర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి ఎరుకొండ రాజేందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దామెర రాజు, మండల నాయకులు దొడ్డే శంకర్ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకుని ఆయిల్ ఫామ్ తోట దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకుడు

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ పరమేష్



శాయంపేట, జనవరి 12, ( సూర్య న్యూస్ ) : మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి కి చెందిన ఆయిల్ ఫామ్ తోటను అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మోరే శ్రీనివాస్ దగ్ధం చేసినందుకు తిరుపతి రెడ్డి ఫిర్యాదు మేరకు ఆదివారం శ్రీనివాస్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి తనకు ఉన్న 179/3 సర్వే నెంబర్ లో గల వ్యవసాయ భూమిలో ఆయిల్ తోటను సాగుచేస్తున్నాడు. తిరుపతి రెడ్డి భూమి ప్రక్కన కాంగ్రెస్ నాయకుడు మోరే శ్రీనివాస్ శనివారం సాయంత్రం తన వ్యవసాయ పొలంకు మధ్య గల కందకాన్ని కావాలని ఉద్దేశపూర్వకంగా తన తోట ధ్వంసం చేయడానికి కందకాన్ని నిప్పుతో అంటించాడు. కందకం కాలుతూ తన ఆయిల్ పామ్ తోటలోని 20 గుంటల తోట దగ్ధమైందని. తోటలోని డ్రిప్ పైపులు, పివీసి పైపులు, గేట్ వాల్స్ కాలిపోయాయని .తోట దగ్గర ఉన్న తన తండ్రి మెతుకు కొంరారెడ్డి మంటలు ఆర్పుతుండగా అది చూసి కూడా శ్రీనివాస్ మంటలు ఆర్పకుండా వెళ్లిపోయాడని అన్నారు. తన పంటను ఉద్దేశపూర్వకంగానే శ్రీనివాస్ దగ్ధం చేశాడని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.



## స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలతో నివాళులు

పర్వతగిరి (జనవరి 12) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో ఆదివారం .స్వామి వివేకానంద జయంతి సందర్భంగా.చిత్ర పటానికి శ్రీ రామకృష్ణ సేవా సమితి బాధ్యులు చిదురాల వేణుగోపాల్ పూల మాల వేసి నివాళులర్పించారు స్వామి వివేకానంద సేవలు గుర్తుచేసుకొని.. ఆదర్శ పురుషుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. భారతీయ సాంస్కృతి వైభవని విశ్వఅంతటా వ్యాప్తి చేసేలా నిరంతరం కృషి చేసిన మహానుభావుడు 1893 లో చీకగో లో హిందూత్వని పరిచయం చేసి అక్కడ లక్షల మంది తో ప్రసగం చేసారు .యువత ఆయన బాటలో నడవాలి. ఆయన చేసిన సేవలు దేశంనికి ఎంతో ఆదర్శనీయం గర్వకరణం. అని బోరుమడ్లకు చెందిన ప్రతాపరెడ్డి అన్నారు. అతనిపై మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు మాట్లాడుతూ వివేకానందుడు జీవితం చిరస్మరణీయం వారి సేవలు గుర్తుచేసుకుంటూ తరతరాలుగా జీవించవచ్చు అన్నారు.స్వామి వివేకానంద జీవిత చరిత్ర పుస్తకలు పర్వతగిరి రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీ.వివేకానంద గూడెల్లి రంజిత్.యక్కభ్రం శ్రీనివాస్ చారి ఎస్ మల్లికార్జున సాయి గుప్తా అనిల్ వివేకానంద సాయి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు

## యువతకు స్ఫూర్తి వివేకానంద

### బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షులు 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి



పరకాల, జనవరి 12, మేజర్ న్యూస్ సూర్య: నేటి యువత స్వామి వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షులు, 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకొని వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి యువత చేతుల్లోనే ఉందన్నారు. నేటి యువత స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకోవాలని బెజ్జంకి పూర్ణ చారి పిలుపు నిచ్చారు.

## కరెంట్ షాక్ తో మహిళ మృతి

రాయపర్తి, జనవరి 12(మేజర్ న్యూస్ సూర్య)ఇల్లు శుభ్రం చేస్తుండగా కరెంటు షాక్ తో మహిళా అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని కొండూరు గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన గంగారపు ముత్తమ్మ (57) ఇల్లు శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగలడంతో కింద పడి స్పృహ కోల్పోయింది. గమనించిన స్థానికులు వచ్చి చూడగా అప్పటికే ముతమ్మ కింద పడి చనిపోయింది.మృతురాలి కొడుకు ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పంచనామ నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు



# మదర్ ఫౌండేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన వినయ్ భాస్కర్

హనుమకొండ ప్రతినిధి జనవరి 12 మేజర్ న్యూస్ సూర్య: గత కొన్ని సంవత్సరాలుగా సంగీత,సాహిత్య,సామాజిక,స్వచ్ఛంద సేవలు అందిస్తున్నటు వంటి మదర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ ,బి ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.బాలసముద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మదర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మోటె చిరంజీవి తో కలసి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక ఉచిత వైద్య శిబిరాలు, విద్యార్థులకు, రైతులకు అవగాహన కార్యక్రమాలు చేస్తున్న మదర్ ఫౌండేషన్ ఎందరికో ఆదర్శం అని అన్నారు. ఇంకా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, వివిధ రంగాలలో ప్రతిభావంతులను గుర్తించి, ప్రతి సంవత్సరం కొన్ని వందల మందికి జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనేక అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేస్తూ ప్రోత్సహిస్తున్నటువంటి మదర్ ఫౌండేషన్ సేవలు గొప్పవని తెలిపారు. భవిష్యత్తులో కూడా మంచి కార్యక్రమాలు చేయాలని, కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, జోరిక రమేష్, నాయకులు రవీందర్ రావు, పరుశురాములు,సారం రఘు, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, పబ్బోజు శ్రీకాంతాచారి, వీరస్వామి, నాయకులు రామ్మూర్తి, రఘు, పానుగంటి శ్రీధర్, పెద్ది రాజు, రఘు, రమేష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# భారతదేశాన్ని జాగృతము చేసిన మహనీయుడు స్వామి వివేకానంద



పర్వతగిరి (జనవరి 12)సూర్య న్యూస్ పర్వతగిరి మండలంలోని అన్నారం గ్రామంలో స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకనంద 162వ జయంతి వేడుకల సందర్భంగా వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు .ఈ సధర్భంగా సేవా సమితి అధ్యక్షులు చేబెల్లి మహేందర్ యాదవ్ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని భారతదేశ సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప ఆధ్యాత్మిక వేత్త వివేకానంద ప్రాచ్చాయ్యత్త దేశాలలో పర్యటించిన మొట్ట మొదటి భారత సన్యాసి అని భరతమాతను ప్రపంచపు అత్యున్నత సింహాసనం మీద కూర్చున్న దృశ్యాన్ని నేను కల్లారా చూసానంటూ వందల ఏళ్ళ క్రితమే వివేకానంద చెప్పిన మాటలను నిజం చేయాలి. అలాగే వారి చరిత్రను ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని అన్నారు. జయంతిని పూరస్కరించుకొని పారిశుధ్య కార్మికులకు చద్దార్లు మరియు పండ్లు పంపిణి చేశారు వారితోపాటు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెండ్యాల దయాకర్, ఉపాధ్యక్షులు గొల్లపెల్లి సంతోష్, బత్తిని జలెందర్, మోట పోతుల సాయిరామ్ , బుర్ర సంతోష్, కనుకుంట్ల రాజమహేందర్, ఆర్. దామోదరా చారి, నాగేల్లి దర్గయ్య, జి. ప్రేమిచంద్ స్థానిక పెద్దలు, యువకులు పాల్గొన్నరు

# మృతుడు కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పరామర్శ



పర్వతగిరి (జనవరి 12) సూర్య న్యూస్ పర్వతగిరి మండలం కొంకపాక గ్రామం దగ్గర గల తండా కి చెందిన యువ రైతు భూక్య వెంకన్న అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు ఆదివారం వారి నివాసానికి వెల్లి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి, మనోధైర్యం ను వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ కల్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం







మరిపెడ,జనవరి12,మేజర్ న్యూస్ (సూర్య ):మరిపెడ పట్టణం లోని సీతారాంపురం కాలనీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల్లో ప్రతిభ చాటిన యువతులకు బహుమతులను అందజేశారు.సంక్రాంతి పండుగను పురష్కరించు కొని కాంగ్రెస్ నాయకులు డా. రాకేష్, బల్లెం రవి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో ప్రధమ,ద్వితీయ, తృతీయ, నాల్గవ స్థానాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ చాటిన వారికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘు వీరారెడ్డి, యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి లు బహుమతులను అందజేశారు.వారు మాట్లాడుతూ పోటిల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు రాంలాల్, లక్ష్మీపతి, మాజీ ఎంపిటిసి అంబారీష జిల్లా మైనార్టీ నాయకులు షేక్ అబ్జల్,అజీజ్,బోర గంగులు,సర్వర్, సాజీద్, యాకుబ్ పాషా,పాశం నరేష్ రెడ్డి, లింగయ్య, ప్రమోద్, నల్లు శ్రీకాంత్ రెడ్డి,ఈ కార్యక్రమంలో మహిళలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పైడిపెల్లి లో దర్గా ఉత్సవ వేడుకలు



## ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

వరంగల్ ప్రతినిధి జనవరి12 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ పైడిపెల్లి దర్గాలో హజ్రత్ సయ్యద్ నూరుద్దీన్ ఖాద్రి బాబా రహమతుల్లాలై ఉర్సు ఉత్సవాల్లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ ఉత్సవాలా సందర్భంగా పలువురు తో కలిసి ఎర్రబెల్లి స్వర్ణ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఉస్మాన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జన్ను అరుణాకర్,వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్,మూవీ ఆర్టిస్ట్ బాషా, మైనార్టీ నాయకులు షేక్ ఆదాం, రబ్బాని, అంకుశావళి, పాషా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్ను యుగేందర్, జన్ను అనిల్, రంజిత్, సురేందర్, మురళి, సురేష్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు ఎలక్ట్రిక్ బైక్‌లు ఎంతో ఉపకరిస్తాయి








**-ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డా. రాంచంద్రనాయక్**

**-ఎలక్ట్రిక్ బైక్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే**

మరిపెడ, జనవరి 12,మేజర్ న్యూస్ (సూర్య ):పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు ఎలక్ట్రిక్ బైక్‌లు ఎంతో ఉపకరిస్తాయని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోత్ రాంచంద్రనాయక్ అన్నారు.మరిపెడ పట్టణ కేంద్రంలో స్టార్ ఏజెన్సీ యజమాని రహీముద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎడిఎంఎస్ ఎలక్ట్రిక్ బైక్ షోరూంను డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినియోగ దారులకు నాణ్యమైన సేవలు అందించాలని వారికి సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూవినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని, రానున్న కాలంలో పెట్రోల్‌తో నడిచే బైక్‌లను కొనలేని పరిస్థితి వస్తుందన్నారు. ఈ క్రమంలో పర్యావరణం కాలుష్యం కాకుండా ఉండానికి బ్యాటరీ బైక్‌లు ఎంతో ఉపకరిస్తాయని అన్నారు.పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు ఎలక్ట్రిక్ బైక్‌లు ఎంతో ఉపకరిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి,డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ యూత్ ఐకాన్ నూకల అభినవ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్,మాజీ ఎంపీటీసీ గంధశిరి అంబరీష,అల్లం ప్రేమ్ రెడ్డి, తాళ్ల పల్లి ప్రవీణ్, తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ హుస్సేన్, మాజీ సర్పంచ్ బానోత్ కృష్ణ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గూగులోత్ రవి నాయక్, పట్టణ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండి అజీజ్, షేక్ అఫ్జల్, షేక్ యాకుబ్ జానీ, పాషా, ఉపేందర్,ముదిరెడ్డి నరేష్ రెడ్డి, అలవాల ఉపేందర్ ప్రజాపతి, సురేష్ నాయక్, బంక ప్రమోద్,సర్వర్ పాషా, సాజీద్ ఎండీ, బయ్య లింగయ్య, ఏడిఎంఎస్ షోరూం నిర్వాహకులు స్టార్ ఏజెన్సీ,ఏ డిఎంఎస్ షోరూం నిర్వాహకులు షేక్ రహీముద్దీన్, విష్ణువర్ధన్ బాబురావు, యాకన్న, ఈశ్వర్, సునీల్ యాకూబ్ రహీముద్దీన్ ఏడిఎంఎస్ లీడర్స్, ఆదం పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంలో ఆలింగనమైన మిత్రులు

**గురువులకుపాదపూజచేసినపూర్వవిద్యార్థులు**






నెల్లికుదురుజనవరి 12 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని మునిగలవీడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తిరిగి కలుసుకున్నందుకుచాల ఆనందంగాఉన్నదని పూర్వ విద్యార్థులు అన్నారు.ఆదివారంమునిగలవీడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2000బి 2001సంవత్సర విద్యార్థులు 24 సంవత్సరాల అనంతరంఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. అనంతరం వారి ఉపాధ్యాయులకు పాదాభివందనంచేసిఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలోఏ నగేష్,కిషోర్,ప్రవీణ్,నగేష్,వెంకన్న, రమేష్,రవి, కవిత,మల్లేష్,యాకన్న,జి వెంకన్న,జి కవిత తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం స్వామి వివేకానంద.

**బిజెపి మండల అధ్యక్షులు యాదగిరి, మురళి**



కొత్త గూడ,జనవరి 12 (మేజర్ న్యూస్ (సూర్య)స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శమని బిజెపి కొత్తగూడ మండల అధ్యక్షులు యాదగిరి మురళి అన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా కొత్తగూడ మండల కేంద్రంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు, వాసం సారయ్య, బిజెపి మండల ఉపాధ్యక్షుడు, వజ్జ రవి, ఓ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గంగపురం బిక్షపతి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు జాడి అశోక్, దీకొండ రవి, సమ్మయ్య, సతీష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు...

## పెద్ద ఎత్తున నడికుడ మండల కేంద్రంలో బిజెపి నాయకుల బైక్ ర్యాలీ

## బిజెపి మండల అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ఎరుకల దివాకర్



పరకాల రూరల్ జనవరి 12 మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ నడికుడ మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా స్వామి వివేకానంద జయంతి మరియు యువజన దినోత్సవ వేడుకలు నడికుడ మండలం రాయపర్తి గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ ఖాళి ప్రసాద్ రావు హాజరయ్యారు మండల కేంద్రం లో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీగా నిర్వహించి ర్యాలీగా రాయపర్తి గ్రామానికి చేరుకొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు ముఖ్యంగా యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని వారు అన్నారు.అనంతరం బిజెపి నూతన మండల అధ్యక్షులుగా ఎరుకల దివాకర్ పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది. నడికూడ మండల ప్రజలందరికీ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షులు దివాకర్ మాట్లాడుతూ నడి కూడ మండలంలోని అన్ని గ్రామాలలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి నాయకులు కార్యకర్తలు అందరి సమిష్టి కృషితో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరవేసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వర్ణోత్సవ సంబరాలకై సన్నాహక సమావేశం



హసన్పర్తి, జనవరి 12, మేజర్ న్యూస్ (సూర్య). మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అన్నారు పెద్దలు. నిరక్షరాస్యులమైన మనకు విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో ఒక ఉన్నత స్థానానికి చేర్చే గురువు భగవంతునితో సమానమని అలాంటి గురువులను ఘనంగా సన్మానించుకోవాలని మాజీ మార్కెట్ డైరెక్టర్ చక్రం రాజేశ్వరరావు అన్నారు. ఆదివారం ఎర్రగట్టుగుట్ట వద్ద గల బాలాజీ గార్డెన్ లో పదవ తరగతి 1975 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు సమావేశమయ్యారు. 50 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా స్వర్ణోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చకిలం రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ఇటీవల మన బ్యాచ్కు చెందిన విజయ భాస్కర్ దంపతులు మూడు లక్షల రూపాయలతో నిర్మించిన ఆర్ఓ ప్లాంట్ ను, షెడ్, బోరు లను హసన్పర్తి హై స్కూల్ లో నిర్మించారు. అలాగే వెలగందుల ఓం ప్రకాష్ 1,50,000తో టాయిలెట్స్ ఇతర పనులను పూర్తి చేయించడం అభినందనీయమన్నారు. వాసవి క్లబ్ ద్వారా ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు ఆర్థిక సహకారం అందిస్తామన్నారు. సమావేశ విధి విధానాలను రూపొందించారు. ఈ సమావేశంలో డాక్టర్ మనోహర్, సాంబయ్య, రవీందర్, పార్థసారథి, మల్లేశం, రంగారెడ్డి, కిషన్ రెడ్డి, రాజిరెడ్డి, రాజేందర్ పాల్గొన్నారు.

# బంజారా సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



## ముఖ్య అతిథిగా కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్

వరంగల్ ప్రతినిధి జనవరి12 మేజర్ న్యూస్ (సూర్య) సేవాలాల్ మహారాజ్ గోర్ బంజారా సంగం ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.అదివారం సేవాలాల్ మహారాజ్ గోర్ బంజారా అధ్వర్యంలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్ హజరై క్యాలెండర్ ఆవిష్కరించారు.అనంతరం సంఘం అధ్యక్షులు గగులోతు విజయ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహారాజ్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శాలను వారు చెప్పినట్టు వంటి సూక్తులు సమాజానికి ఎంతో అవసరమని,వారు సమాజానికి చేసిన సేవా దృక్పథం గొప్పదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క కొమురెల్లి యాదవ్,జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కలకట్ల రవీందర్, హనుమకొండ బంజారా సంఘం అధ్యక్షులు వీరన్న నాయక్,సజ్జత్ నాయక్, అర్పిత నాయక్,కేవీఎల్ రాజేందర్ లక్ష్మీనారాయణ గౌడ్, రంగసాయిపేట గౌరవ అధ్యక్షులు హరి సింగ్, కోశాధికారి ధారావత్సుందర్ కన్వీనర్ భూక్య వినయ్ భూక్య రవి గుగులోతు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కురుమ కుల సంఘం భవన నిర్మాణానికిరూ 20 లక్షలు మంజూరు..





## క్యాలెండర్ ఆవిష్కరణలో

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ

నర్సంపేట జనవరి 12,మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట నియోజకవర్గం కేంద్రంలో కురుమ కులసంఘం భవన నిర్మాణానికి రూ 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామి ఇచ్చారు.నర్సంపేట పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నాడు డివిజన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం భాద్యులు తమకు నియోజకవర్గ స్థాయిలో కుల సంఘం భవనం లేదని, భవన నిర్మాణానికి కృషి చేయాలని కోరడంతో స్పందించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మీరు ఐక్యమై స్థలాన్ని ఏర్పాటు చేసుకుంటే రూ 20 లక్షలతో భవన నిర్మాణంకు నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, బీరప్ప కురుమ కుల సంఘం డివిజన్ అధ్యక్షుడు బుడగొండ బిక్షపతి, కార్యదర్శి కంకల రాజు కుమార్, కోశాధికారి అల్లి రవి, డివిజన్ భాద్యులు కోరె సుధాకర్, కంచు రాజు, కంచు రవి, కొమ్మ కిరణ్, అమ్మ కిరణ్, చీర వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ (303) వాకర్స్ అసోసియేషన్ ఉత్తమ అధ్యక్షుడిలుగా రమేష్



హసన్ పర్తి, జనవరి 12, మేజర్ న్యూస్ (సూర్య).ఇంటర్నేషనల్ (303) వాకర్స్ అసోసియేషన్ ఉత్తమ అధ్యక్షుడిగా హసన్ పర్తి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ ఆదివారం అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏకశిల జయశంకర్ పార్కులో జరిగిన నూతన క్యాబినెట్ విస్తరణ సమావేశంలో ఈ అవార్డును గవర్నర్ ఎల్లగౌడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ (303) వాకార్స్ అసోసియేషన్ ప్రతినిధులు మారపల్లి రాంచంద్రారెడ్డి, కందుకూరి సంజీవ్, పర్శ సతీష్, హసన్ పర్తి వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆరేల్లి వెంకటస్వామి, కోశాధికారి కోడెల మురళీ, కార్యదర్శులు వేల్పుల సంపత్ యాదవ్, పోతరాజు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కంఠమహేశ్వర గౌడ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు



హసన్పర్తి, జనవరి 12, మేజర్ న్యూస్ (సూర్య).గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధి ముచ్చర్ల గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ఆవరణంలో ఆదివారం సంఘం ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘం అధ్యక్షుడు చిర్ర సుమన్ గౌడ్ మాట్లాడుతూ.. పొదుపు అనేది వ్యక్తి యొక్క అభివృద్ధికి సహకరిస్తుందని అదే విధంగా ఇతరులతో మానవత్వ సంబంధాలు ఏర్పడతాయన్నారు. సంఘం యొక్క అభివృద్ధికి కృషి చేసిన వారికి సంఘం బలోపితానికి సహకరించిన ప్రతి సభ్యునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం హాజరైన సభ్యులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి మడూరి మనోహర్ గౌడ్, చిర్ర రామన్న గౌడ్, తాబెట్టి రమేష్, రాజు, నాగరాజు, చలం, సంపత్, పున్నం, సత్యం, వెంకటేశ్వర్లు, దశరథం, శశిధర్, రాజ్ కుమార్, బుచ్చిరాజు, రాజేష్, వంశీ, తిరుమల్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# కాజీపేటలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



కాజీపేట డిసెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) వయనాడు పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక గాంధీ పుట్టినరోజు సందర్భంగా వరంగల్ మహానగర పాలక సంస్థ కాజీపేట మండలం లోని 47 వ డివిజన్ డీజిల్ కాలనీ చౌరస్తా లో ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు..స్వీట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి హాజరై కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమానికి 47 వ డివిజన్ అధ్యక్షులు షేక్ అస్గర్ అధ్యక్షత వహించగా పసునూరి మనోహర్, మరియు కార్పొరేటర్ విజయశ్రీ రజాలి మాట్లాడుతూ..తండ్రి రాజీవ్ గాంధీ తో దేశవ్యాప్తంగా తిరుగుతూ రాజకీయం నేర్చిన ప్రియాంక గాంధీ తన తండ్రి మరణించిన తర్వాత తన తల్లి సోనియా గాంధీ కి, అన్న రాహుల్ గాంధీ కి చేదోడు వాదోడుగా ఉంటూ మనోధైర్యాన్నిస్తూ రాజకీయంగా ముందుకు నడుస్తున్నారు. ప్రియాంక గాంధీ తన నానమ్మ ఉక్కు మహిళ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ పోలికలతో పుట్టి ఆమె ఆలోచన విధానంలో ముందుకు నడుస్తూ ఈ మధ్యకాలంలోనే వయనాడు పార్లమెంటు నుండి నాలుగు లక్షల పదివేల ఓట్ల మెజారిటీతో గెలిచి ప్రత్యక్ష రాజకీయాలతో పార్లమెంటులో అడుగుపెట్టిన ప్రియాంక గాంధీ ఈ దేశం కోసం, దేశ సౌభ్రాతృత్వం కోసం సమగ్రత కోసం అహర్నిశలు కృషి చేస్తూ ముఖ్యంగా మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగినా నేనున్నానంటూ ముందుకు వస్తున్న ప్రియాంక గాంధీ ఇటువంటి పుట్టినరోజులు ఇంకా ఇంకా ఎన్నో జరుపుకోవాలని. రాబోయే రోజులలో ఈ దేశానికి తన అన్న రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న ప్రియాంక గాంధీ కి చేదోడువాదోడుగా మనమందరం ఉంటూ రాహుల్ గాంధీ ప్రధాని చేయుటలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులు పనిచేస్తూ... కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ... రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఈ సందర్భంగా షేక్ అజ్గర్ అన్నారు. ఈ కార్యక్రమంలో 47 వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇప్ప శ్రీకాంత్, తమ్మిడి మధు, కాంపల్లి లక్ష్మణ్, 47వ డివిజన్ మైనార్టీ అధ్యక్షులు బిలాల్, ( బబ్లు) తిరుపతి శ్రీనివాస్, పొలిమేర గోపి, గాదె సామిల్, దుపెల్లి రవి, శేఖర్ మాచర్ల, ఇల్లందుల ఐలయ్య, భత్తుల సమ్మయ్య, సిరిసపెల్లి ప్రభాకర్ రావు, మేఘరాజు సుభాష్, ఆర్ మల్లయ్య, జవాజి నరేందర్, జాన్, కొండ్ర తిరుపతి, రాజారపు మల్లేష్, రాజారపు యాదగిరి, కంకణాల సురేందర్, సుబ్బారావు ధనరాజ్ తదితరులు హాజరై ప్రియాంక గాంధీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.

# బిజెపి పరకాల మండల అధ్యక్షులు. అహర్నిశలు కృషి చేస్తా

**నా నియామకానికి సహకరించిన బిజెపి నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు**

**బిజెపి పరకాల రూరల్ అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్**



పరకాల రూరల్ జనవరి 12 మేజర్ న్యూస్: పరకాల మండల రూరల్ పరిధి 10 గ్రామాలలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని గ్రామాలలో బిజెపి ప్రతి కార్యకర్తకు అండదండగా నిలుస్తానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామ పంచాయతీపై బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తానని భారతీయ జనతా పార్టీ పరకాల రూరల్ అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా నాపై అపూర్వ నమ్మకంతో నా నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి .కి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ కి పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు. కి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి. కి సిరంగి సంతోష్ కుమార్ కి కాచం గురు ప్రసాద్. కి గుజ్జ సత్యనారాయణ రావు. కి జిల్లా ప్రధాన కార్యదర్శులు జయంతి లాల్ .కి కొండి జితేందర్ రెడ్డి. లకు రూరల్ పరిధిలోని బిజెపి సీనియర్ నాయకులకు కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల మండలం 10 గ్రామాలలో బిజెపి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి కలిసికట్టుగా బిజెపి పార్టీ బలోపేతానికి ముందడుగు వేయాలని భారతీయ జనతా పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు మంచి రోజులు వస్తాయని దానికి నిదర్శనం నేనేనని బిజెపి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన నన్ను గుర్తించి నాకు ఈ పదవి కట్టబెట్టడం జరిగిందని ప్రతి కార్యకర్త తెలుసుకోవాలని తెలియజేశారు.

# బి జె పి పార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు





నర్సంపేట, జనవరి 12,మేజర్ న్యూస్ (సూర్య):భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణంలో స్వామి వివేకానందుని జయంతి పురస్కరించుకొని నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. అనంతరం మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి రోజున ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1984లో 'జాతీయ యువజన దినోత్సవం'గా భారత ప్రభుత్వం ప్రకటించింది అన్నారు.భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన మహా వ్యక్తి స్వామి వివేకానంద.భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశంమళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి అని అన్నారు.మందలో ఉండకు వందలో ఉండటానికి ప్రయత్నించు. కెరటం నాకు ఆదర్శం లేచి పడుతున్నందుకు కాదు పడినా కూడా లేస్తున్నందుకు అని మాటల ద్వారా యువతకు స్ఫూర్తి నింపిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రాలకు సంబంధించి సమాజంలో అత్యంత ప్రభావాన్ని కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్త వివేకానందుడు.ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తిమంత్రాలు. ఇప్పటికీ యువతలో చైతన్యాన్ని నింపుతున్నాయి అన్నారు.19వ శతాబ్దపు చివర్లో హిందూ మతాన్ని ప్రపంచంలోని ప్రధాన మతాలలో ఒకటిగా నిలిపిన ఘనత ఆయనది అని ఆయన గొప్పతనాన్ని వ్యక్తిత్వాన్ని కొని ఆడారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహం కోసం వరంగల్ రోడ్ జంక్షన్ లో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటుకై భూమి పూజ చేసారు. ఇట్టి కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి గారు,ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గడ్డం ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, కౌన్సిలర్ గోల్యా నాయక్, బానోతు వీరన్న,సీనియర్ నాయకులు జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ పొదిల్లా రామచందర్, గంగిడి మహేందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, చిలువేరు అన్వేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు నూనె రంజిత్, నర్సంపేట పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, దుగ్యాల సమ్మయ్య, కందికొండ శ్రీనివాస్, కాసుల నాగేందర్, ముత్యం శ్రీనివాస్, తౌటం నిశాంత్, వరంగటి రాజకుమార్, ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోత్ రాజేందర్, నర్సంపేట రూరల్ ప్రధాన కార్యదర్శి రాము, నర్సంపేట పట్టణ బూత్ అధ్యక్షులు బూరుగు సాయి రాజు, అబ్బర బోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు

# ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



హన్మకొండ ప్రతినిధి, జనవరి 12, మేజర్ న్యూస్ సూర్య:వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్, న్యూ శాయంపేట ధోణ గుట్టలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి ఆదివారం ఆలయ ఆవరణలో రూ. 54 లక్షలతో ఆలయ పరిసరాల్లో అంతర్గత రోడ్డు, సైడ్ డ్రైనేజీ, గిరి ప్రదీక్షణ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే, మేయర్ ఆలయన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే,అంగరంగ వైభావంగా జరిగిన గోదా దేవి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయ ఆవరణలో గోశాలా కూడా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మోహన్ రావు, డివిజన్ అధ్యక్షులు సురేందర్, నాయకులు రమేష్, కృష్ణ, వేణు, అధికారులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# యువతకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానందుడు.



హసన్పర్తి, జనవరి 12, మేజర్ న్యూస్ (సూర్య). స్వామి వివేకానందుడు యువతకు ఆదర్శప్రాయుడు స్ఫూర్తి ప్రదాత అని వీఆర్ఎస్ జిల్లా నాయకుడు చెల్లా వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్వామి వివేకానందుని 162 వ జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం గ్రేటర్ వరంగల్ 5 వ డివిజన్ లోని హనుమాన్ నగర్ ఫేజ్ 1 కాలనీ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బిఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. వివేకానందుడు ఆధ్యాత్మిక వేత్త గా సందేశల స్ఫూర్తి తో ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది యువత వివేక నందుని ఆదర్శంగా తీసుకుంటునారన్నారు. స్వామి ప్రపంచ మత మహసభ లకు హాజరై భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచ నలుమూలలకు విస్తరింప చేసిన ఘనత వివేకానందేనని, యువత స్వామి వివేకనందుడి సందేశాలను పాటిస్తూ జీవితం లో గొప్ప స్థాయి కి ఎదగాలని కోరారు. ఈ కార్య క్రమం లో స్టానిక కాలనీ కమిటీ సభ్యులు మొట్ల మనోహర్, వలస సారంగం, వలుస సదానందం, తడుక శ్రీకాంత్ , సిరి మల్లె ప్రవీణ్, రాజ్ కుమార్, వెంకటేష్, రవి కిరణ్, ఋషి ,వినోద్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# దంతాలపల్లి బిజెపి మండల పార్టీ అధ్యక్షుడుగా జి.భరత్



దంతాలపల్లిజనవరి 12 (సూర్య మేజర్ న్యూస్):భారతీయ జనతా పార్టీ దంతాలపల్లి మండల అధ్యక్షునిగా గుండగాని భరత్ కుమార్ ని రెండ సారి రాష్ట్ర పార్టీ నియమించినట్లు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకంతో విశ్వాసంతో రెండవసారి అవకాశం ఇచ్చిన కేంద్ర మంత్రివర్యులు,రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి,మానుకోట జిల్లా అధ్యక్షులు ఎలమంచి వెంకటేశ్వర్ రావు,మాజీ ఎంపీ సీతారాం నాయక్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజ వర్ధన్ రెడ్డి,యాప సీతయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మరపు వెంకన్న,మోసంగి మురళి,ధార ఇందు భారతి,రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు మండల నాయకులు బూతు అధ్యక్షులకు ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు.భారతీయ జనతా పార్టీని ప్రతి గ్రామాలలో బలపేతం చేస్తానని, పార్టీ సిద్ధాంతాలను అన్ని గ్రామాలకు విస్తరింప చేయడానికి కృషి చేస్తానని భరత్ కుమార్ అన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు రేగూరి చంద్రయ్య మృతి



పరకాల రూరల్ జనవరి 12 మేజర్ న్యూస్:పరకాల మండలం వెల్లంపల్లి వాస్తవ్యులు తొలి తరం స్వాతంత్ర సమరయోధుడు రేగురి చంద్రయ్య ఆదివారం తుది శ్వాస విడిచారు. ఆనాడు స్వాతంత్ర ఉద్యమ కాలంలో అనేక ఎదురు దెబ్బలు తిని స్వాతంత్ర కోసం పాటుపడి స్వాతంత్ర ఆకాంక్ష నెరవేరిన సందర్భంగా గత సంవత్సరం వరకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్వతంత్ర ఉద్యమ కాలంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గురించి తన బాల్యమిత్రులు తన చిన్ననాటి బంధువులు తన సహచరులు,గ్రామస్తులు అందరితోని పంచుకుంటూ ఉండే వారు.

గత సంవత్సరం తనుపడ్డ కష్టాలను తను చేసిన పోరాటాలను గురించి పాత్రికేయ మిత్రులతో కూడా పంచుకున్నటువంటి సందర్భాలు కోకొల్లలు. తొలితరం స్వాతంత్ర సమరయోధుడు ఆనాటి ఉక్కుమనిషి రేగురి చంద్రయ్య ప్రతిపట్ల గ్రామస్తులు సహచరులు బంధుమిత్రులు నేటి తరం యువతీ యువకులందరూ సంతాపాన్ని ప్రకటిస్తూ. మన మధ్య ఉన్నటువంటి గొప్ప స్వతంత్ర సమరయోధుడిని కోల్పోవడం బాధాకరమని గ్రామస్తులంతా బాధను వ్యక్తం చేశారు..

## రాజ్ కుమార్ అరెస్ట్ అక్రమం

## మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



హన్మకొండ ప్రతినిధి, జనవరి 12, మేజర్ న్యూస్ సూర్య:అక్రమ కేసులు అరెస్టలతో మీడియా గొంతు నొక్కడం అప్రజాస్వామికం అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు తెలుపుతూ ప్రజల గొంతుకై యూట్యూబ్ వేదికగా పని చేస్తున్న అర్జీ టివి జర్నలిస్టు, గిరిజన బిడ్డ రాజ్ కుమార్ ను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాజ్ కుమార్ కుటుంబాన్ని ఆయన ఆదివారం రోజున పరామర్శించారు. కుటుంబసభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల అభిప్రాయాలను బహిర్గతం చేస్తున్నందుకే రాజ్ కుమార్ అక్రమ అరెస్ట్ అని , ప్రభుత్వ చర్య తో కాంగ్రెస్‌ది అణచివేతల పాలన అని అర్ధమవుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్న పౌర సమాజంపై సైతం ఇటువంటి కేసులే పెడుతున్నారని, అక్రమ అరెస్టలు చేస్తున్నారని వివరించారు. ప్రజల తరపున పోరాటం చేస్తామని, కలిసి వచ్చే శక్తులను కాపాడుకుంటామని అన్నారు.

# ఘనంగాపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు







## ఉపాధ్యాయుడుఎల్లప్పుడూ

## విద్యార్థుల మేలు కోరుతూ ఉంటాడు

## హెచ్ఎం మద్ది వెంకటేశ్వర్లు

నెల్లికుదురు జనవరి 12 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలోఎస్ఎస్సి ఆత్మీయ సమ్మేళనఆదివారంఅమూల్య గార్డెన్లో శాంతినికేతన్ గురుకుల పాఠశాల పదవ తరగతి1999,2000.ఎం కె ఆర్ గార్డెన్ గీతాంజలి స్కూల్ 2009బి2010.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు2004బి2005 సంవత్సరపు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగినది. ఈఆత్మీయ సమ్మేళనానికి పదవ తరగతివిద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా.అప్పుడు విద్యాభోధనన చేసిన ఉపాధ్యాయులు కూడా ఈ యొక్క ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేయడం జరిగినది .ఈ ఆత్మీయ సమ్మేళనం లో ఉపాధ్యాయులు హెచ్ఎం మద్ది వెంకటేశ్వర్లుమాట్లాడుతూసంవత్సరాలు అయిపోయినా కూడా మీరు మమ్ములను గుర్తు పెట్టుకుని ఈకార్యక్రమానికి పిలవడం ఎంతో ఆనందంగా ఉన్నదని ఉద్యోగ రీత్యా మేమరకరకాల ప్రాంతాల్లో ఉన్నప్పటికీ మీరు చూపించిలన ప్రేమకి మీరు చూపించినఆప్యాయతకి కాదనలేక ఈ యొక్క పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికివిచ్చేయడం జరిగినదని తెలియజేశారు. ఆత్మీయ సమ్మేళనం లో ఉపాధ్యాయులుమాట్లాడుతూ ఇప్పుడు సోషల్ మీడియా వినియోగం చాలా విరివిగా పెరిగిందనిసోషల్ మీడియాతో ఉపయోగం ఎంత ఉందో అంతే దుష్ఫలితాలు కూడాఉన్నాయని దాన్ని సరైన పద్ధతిలో వినియోగించుకోవాలనిమీరు కూడా మీపిల్లలపై శ్రద్ధ చూపించి మీరు చేయలేని వి మీ పిల్లలద్వారా చేయించి వారినిఉన్నతశిఖరాలలో ఉంచేలా ప్రోత్సాహించాలని అన్నారు. అలాగే తాముపనిచేసినప్పుడు ఇక్కడ విద్యార్థులపై తమకున్న జ్ఞాపకాలను నెమరు వేసుకొనివిద్యార్థులతో పంచుకోవడం జరిగినది. ఉపాధ్యాయుడు ఎప్పుడూ విద్యార్థులుఉన్నత స్థితిలో ఉండాలని కోరుకుంటారని ఎప్పుడైతే విద్యార్థులు ఉన్నత స్థాయిలోఉంటారో ఆ ఉపాధ్యాయులకు పట్టలేని ఆనందం ఉంటుందని అన్నారు. అలాగేమాకు టెన్త్ బ్యాచ్ తో చాలా మంచి అనుబంధంఉన్నదని అప్పుడు మేము కూడా పట్టుదలతో విద్యార్థులకు పాఠాలు బోధించామనిఅంతే శ్రద్ధగా విద్యార్థులు కూడా నేర్చుకొని ఉత్తమ ఫలితాలు తీసుకురావడంజరిగినదని అన్నారు. ఇదేవిధంగా మా నుంచి మీకు ఎటువంటి సహాయసహకారాలు కావాలన్నా ఎప్పుడూ మేము అందుబాటులో ఉంటామని మీరు ఏవిషయమైనా మాకు స్వేచ్ఛగా పంచుకోవచ్చని మా ఎక్స్పీరియన్స్ తో మీకు మంచిసలహాలు ఇచ్చేందుకు మేము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని తెలియచేసారు . ఈబ్యాచ్ సమాజానికి పనికివచ్చే ల మంచి కార్యక్రమాలను తమకు తోచినంతచేసేలా ప్రణాళికలను చేసినట్లయితే బావుంటుందని సూచించారు. ఇలా సంవత్సరాల తర్వాత మిమ్మల్ని అందరిని కలవడం చాలా ఆనందంగా ఉన్నదనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఇక్కడకు విచ్చేసిన ఉపాధ్యాయులకు శాలువాతో చిరుసత్కారం చేసుకుని వారి అమూల్యమైన ఆసిస్సులను పొందటం జరిగింది . ఈపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు తమయొక్క జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆహ్లాదకరంగా ఈ యొక్క కార్యక్రమాన్నిముగించటం జరిగింది.

## పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తా

### మండల అధ్యక్షుడు చందురాజు యాదవ్

### రెండవసారి మండలాధ్యక్షుడిగా చందురాజుఎన్నిక



నెల్లికుదురుజనవరి12 మేజర్ న్యూస్(సూర్య) తనను ఎన్నుకున్న పార్టీకినిరంతరం బాధ్యతగా కృషి చేస్తానని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు చందు రాజు యాదవ్ అన్నారు.ఆదివారంమండలకేంద్రంలో రాష్ట్ర ఎన్నికల అధికారి యెండల లక్ష్మీనారాయణఆదేశాల మేరకు రెండవసారి మండలఅధ్యక్షులుగాఎనుకున్నట్టు తెలిపారు. అనంతరం చందురాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో రెండవసారి ఎందుకున్నందుకు పార్టీ బలోపేతానికి అహర్నిశలుకృషి చేస్తానని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామపంచాయతీపైబీజెపి జెండా ఎగరవేయడం లక్ష్యంగాపనిచేస్తానని అన్నారు.తన ఎన్నికకు సహకరించినజిల్లా పార్టీ నాయకులకు,మండల నాయకులకు,బూత్ అధ్యక్షులకు,కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం



నర్సంపేట, జనవరి 12, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 2007-08 పదోతరగతి బ్యాచ్ విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా అప్పటి ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, అక్బర్, రాజు, రాజ్ పాల్ లు పాల్గొన్నారు. ఆదివారం ఉదయం స్థానిక ప్రభుత్వ పాఠశాలకి 2007-08 బ్యాచ్ విద్యార్థులు చేరుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. గత 17ఏండ్ల కిందట పూర్తయిన తమ పదో తరగతి క్లాసులను, ఫన్నీ సంఘటనలను గుర్తు చేసుకున్నారు. ఏండ్ల తర్వాత మళ్ళీ ఒక చోటుకి చేరడంతో గత అనుభవాలను, ప్రస్తుత పరిస్థితులను షేర్ చేసుకున్నారు. కలిసి చదువుకున్న తోటి మిత్రులను కలవడంతో వారి ఆనందాలకు హద్దేలేకుండా పోయింది. ఈ కార్యక్రమంలో రంగు రాంబాబు, బుర్ర శ్రవణ్, అనుముల చిరంజీవి, సింగిరెడ్డి రమేష్, దామెర రాజు సహా తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీలు..








కేసముద్రం,జనవరి 12, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి తండ్రి వేం చెన్న కృష్ణారెడ్డి, సోదరుడు వేం పురుషోత్తం రెడ్డి జ్ఞాపకార్థం కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీలు రెండవ రోజు కొనసాగుతున్నాయి.ఆదివారం నిర్వహించిన కబడ్డీ పోటీలకు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తేరాల శ్రీనివాస్,సీనియర్ నాయకులు బండారు దయాకర్, కదిర సురేందర్, టౌన్ అధ్యక్షులు రావుల మురళి, మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్,అల్లం వెంకటేశ్వర్లు,ప్రముఖ హైకోర్టు న్యాయవాది జలేందర్,తేరాల వీరభద్రం,ఓలం మురళి, దామర కొండ ప్రవీణ్ కుమార్, నాగనబోయిన వెంకటేశ్వర్లు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని నేటి క్రీడలను ప్రారంభించారు. కాగా ఆదివారం సాయంత్రం నాటికి అండర్ 17 బాలుర విభాగంలో 16 జట్లు, బాలికల విభాగంలో 8 జట్లు, సీనియర్ మెన్ విభాగంలో 7 జట్లు, మహిళల విభాగంలో 4 జట్లు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో ఆడుతున్నాయి. ఈ కార్యక్రమంలో మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చెడుపల్లి ఐలయ్య, మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కొప్పుల శంకర్ తో పాటు పలువురు క్రీడాకారులు, క్రీడాభిమానులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చైతన్య యూత్ అధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు..



నర్సంపేట, జనవరి 12, మేజర్ న్యూస్ (సూర్య):ఖానాపూర్ మండలం ధర్మరావుపేట గ్రామంలో చైతన్య యూత్ ఆధ్వర్యంలో నేషనల్ యూత్ డే ని పురస్కరించుకొని స్వామి వివేకానంద జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఖానాపురం మండలం ఎస్సై రఘుపతి హాజరై వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ వివేకనంద ఆశయాలను స్మరిస్తూ సన్మార్గంలో ప్రయాణం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య యూత్ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద దూదిపాల బుచ్చిరెడ్డి



శాయంపేట, జనవరి 12, ( సూర్య న్యూస్) : స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం వివేకానందుడి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు.స్వాబలంబన ప్రగతిశీల దేశం కోసం పాటుపడిన మహా వ్యక్తి అని యువత సమాజాభివృద్ధి కోసం పట్టుదల, మతసామరస్యం, సేవాగుణంతో పనిచేయాలని చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్,కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి,శానం కుమారస్వామి, బాసని మార్కండేయ, రఘు సింగ్, రవిపాల్, రాజు,మారపల్లి కట్టయ్య,కొమ్ముల విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్స్ పూర్తి




భీమదేవరపల్లి, జనవరి 12(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఆదివారం జిల్లా స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్స్ టోర్నమెంట్ భీమదేవరపల్లి జోన్ కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మాచర్ల కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రీడాకారుల ఎంపిక కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు తమ అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జిల్లా రాష్ట్రస్థాయిలో రాణించాలని అన్నారు. మాచర్ల కుమారస్వామి మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులకు హనుమకొండ క్యాంపులో కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు రామ్ రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సారంగపాణి, అబ్దుల్ ఖాన్, ముల్కనూర్ ఏఎస్ఐ సంపత్, మండల కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ సునీల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్, వల్లెపు మహేందర్, శివ సారపు రవీందర్, పోలు రవీందర్, నాగరాజు శ్రీనివాసు, గాజుల వెంకన్న, మాచర్ల కరుణాకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## డి బి ఎల్ మట్టి టిప్పర్లను నిలుపుదల చేయాలి

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్



భీమదేవరపల్లి, జనవరి 12(మేజర్ న్యూస్ సూర్య):శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కొత్తకొండలో మూడు రోజులపాటు జరిగే జాతర నేపథ్యంలో ఈ ప్రాంతంలో నుండి మట్టి రవాణా చేస్తున్న డిబిఎల్ కంపెనీకి చెందిన మట్టి టిప్పర్లను అధికారులు నిలుపుదల చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. కొత్తకొండ జాతరకు వచ్చే ప్రధాన రహదారుల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అతి వేగంగా వెళ్లే మట్టి టిప్పర్లతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. మట్టిని రవాణా చేస్తున్న టిప్పర్లపై అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. వీరన్న బ్రహ్మోత్సవాల సందర్భంగా మట్టి టిప్పర్లను జాతరకు వచ్చే ప్రధాన రహదారులపై అనుమతించకూడదని అధికారులకు విజ్ఞప్తి చేశారు. మట్టి టిప్పర్లను కట్టడి చేసి భక్తులకు ఆటంకం కలగకుండా చూడాలని అధికారులను కోరారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ఫ్లెక్సీ చించివేత



భీమదేవరపల్లి, జనవరి 12(మేజర్ న్యూస్ సూర్య):సంక్రాంతి పండుగను పురస్కరించు కొని, కొత్తకొండ జాతర నేపథ్యంలో మండలం లోని ముల్కనూరులో ప్రధాన రహదారిపై స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ ని శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చించి వేశారు. ఈ ఘటనపై హన్మకొండ ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల చింటూ స్పందించి ఆదివారం మీడియాతో మాట్లాడారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. జరిగిన ఘటనపై స్థానిక ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## భారాస పార్టీ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నాం

### మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



హన్మకొండ ప్రతినిధి, జనవరి 12, మేజర్ న్యూస్ సూర్య:బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడికి ప్రతిచర్య ఉంటుందని, పార్టీ కార్యాలయాలను దేవాలయాలిగా భావిస్తున్నామని చెప్పారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఇది జరిగిందని, దాడులకు భయపడబోమని హెచ్చరించారు.మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ మాట్లాడుతూ పోలీసుల సమక్షంలో కార్యాలయంపై దాడి జరగడం ప్రజాస్వామ్యంపై దాడి అని పేర్కొన్నారు. బైరపాక ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రశ్నించేవారిపై దాడులు చేసే సంస్కృతి ప్రజాస్వామ్యానికి హానికరమని తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్ మాట్లాడుతూ రైతుల హక్కుల కోసం పోరాడుతూ, ఎలాంటి దాడులైనా ఎదుర్కొనగలమని కాంగ్రెస్ కుట్ర రాజకీయాలు బయటపెడతాం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, నాయకులు రవీందర్రావు, పరశురాములు, సౌరం రఘు, విద్యార్థి నాయకులు పబ్బోజు శ్రీకాంతాచారి, వీరస్వామి, రామ్మూర్తి, రఘు, పానుగంటి శ్రీధర్, పెద్ది రాజు, రమేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం కుంజా కుసుమాంజలి.



కొత్తగూడ, జనవరి 12 (మేజర్ న్యూస్ ( సూర్య)కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుంజ కుసుమాంజలి అన్నారు. ఆదివారం రోజున సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ కందుల సందీప్ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ గడపగడపన అందించేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పేరుతో ముద్రించిన నూతన క్యాలెండర్ ను సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సందీప్ యాదవ్ ముద్రించడం పట్ల కుసుమాంజలి హర్షం వ్యక్తం చేశారు.

# కొత్తకొండ జాతరలో కట్టుదిట్టమైన భద్రత





### 500 మంది పోలీసులతో భారీ బందోబస్తు

### నిఘా నీడలో జాతర పరిసరాలు

### ఖాజీపేట ఏసిపి తిరుమల్

భీమదేవరపల్లి, జనవరి 12(మేజర్ న్యూస్ సూర్య):కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల జాతరకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఖాజీపేట్ ఏసిపి తిరుమల్ తెలిపారు. ఆదివారం కొత్తకొండ జాతరలో బందోబస్తుపై పోలీస్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. సోమవారం నుండి బుధవారం వరకు కొత్తకొండ జాతర పరిసర ప్రాంతాలు పోలీసుల ఆధీనంలో ఉంటుందన్నారు. జాతర బందోబస్తుకు భారీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 500 మంది పోలీస్ బలగాలతో జాతరలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. 6 ఏసీపీలు, 15 మంది సిఐలు, 32 మంది ఎస్ఐలు, పలువురు హెడ్ కానిస్టేబుల్ తో సుమారు 500 మంది పోలీసులు, టాస్క్ ఫోర్స్, షీ టీమ్స్, స్పెషల్ పార్టీ బృందాలు బందోబస్తులో పాల్గొంటున్నట్లు వెల్లడించారు. ఆలయానికి చేరుకునే మార్గాల్లో చెక్ పోస్టులను, భారీ గేట్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. తమ సిబ్బంది ఎక్కడివారు అక్కడే అనుక్షణం డేగ కన్ను వేసి ఉంటారని, ముఖ్యంగా చైన్స్ స్నాచర్స్, పిక్ ప్యాకెటర్ల ను, మహిళలపై ఈవ్ టీజింగ్ ఆట కట్టించేందుకు పోలీసులు నిరంతరం జాతరలో తిరుగుతుంటారని తెలిపారు. 68 సీసీ కెమెరాలు,2 డ్రోన్ కెమెరాలతో జాతర పరిసరాలను అనుక్షణం పర్యవేక్షించనున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి తొక్కిసలాట జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. జాతరలో విఐపి దర్శనాలకు అనుమతి లేదని, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. భక్తులకు ఇబ్బందులు కలిగించేలా ఎవరైనా వ్యవహరించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జాతర పరిసర ప్రాంతాలు నిఘా నీడలో ఉంటుందని, భక్తులంతా ప్రశాంతంగా వీరభద్ర స్వామి దర్శించుకోవాలని సూచించారు. ఇందులో ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, వంగర ఎస్సై దివ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఎన్ని ట్రెంచ్లుకొట్టిన ఆగని అక్రమ ఇసుక రవాణా






### అధికారుల ఆదేశాలను లెక్కచేయనిఇసుక దందా

నెల్లికుదురు జనవరి 12 మేజర్ న్యూస్(సూర్య) తహసిల్దార్ కోడి చింతలరాజు జారీ చేసిన ఆదేశాలను అక్రమఇసుకరవాణా దారులు పట్టించుకోవడం లేదు. ఆదివారంమండలంలోనిబ్రాహ్మణ కొత్తపల్లి శివారు,నెల్లికుదురుపరిధిలోని ఆకేరు వాగు నుంచి ట్రాక్టర్లుఇతర వాహనాల ద్వారా ఇసుక రవాణాచేయకుండాతహసిల్దార్ రాజుశుక్రవారం రెవెన్యూ సిబ్బంది ద్వారా జెసిబి తో ట్రెంచ్ కొట్టించిన సంబంధిత కందకం వేయించినపోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరం నుండి ఇసుక అక్రమ దందాకు పాల్పడుతున్నారు.అక్రమ ఇసుక రవాణా చేస్తే కేసులుపెట్టి కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించినప్రయోజనం లేకుండాకొత్త దారుల ద్వారాఇసుక అక్రమ రవాణా కు పాల్పడుతూనే ఉన్నారు.తమ ఇసుక దందాకు అడ్డుగా ఉందనిరవాణా దారులు తహసిల్దార్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ట్రెంచ్ లెక్కచేయకుండా. యధావిధిగా యదేచ్ఛగా ఇసుక రవాణాకుపాల్పడుతున్నారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిఅక్రమ ఇసుక రవాణా దారులు ఇసుకతరలిస్తూ సొమ్ము చేసుకోవడం పట్ల మండల ప్రజలు విస్మయంవ్యక్తం చేస్తున్నారు. వెంటనేసంబంధిత అధికారులు జోక్యం చేసుకొనికఠినచర్యలు తీసుకొని ఇసుక కోసం వెళ్లే దారులన్నీ కందకాలుతీయించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలనిమండల ప్రజలు రైతులుకోరుతున్నారు.